విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



టీవీ రిపోర్టర్లు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 25-04-2025 | సంపుటి : 11 | సంచిక : 95 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలు



అమరావతి, ఏప్రిల్ 24: పాలనలో ఏఐని వినియోగించినా మానవీయకోణం ముఖ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు సచివాలయంలో నిర్వహించిన ఏఐ వర్క్‌షాప్‌లో సీఎం మాట్లాడుతూ.. టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలను డెలివరీ చేయొచ్చన్నారు. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఉంటుందని, త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తానే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని చెప్పుకొచ్చారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని చెప్పారు. ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశపెట్టాలన్నారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలన్నారు. రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని తెలిపారు.'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. 2 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దామన్నారు. వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ చేయాలని వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయన్నారు. ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.కాగా.. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్‌షాప్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు వర్క్‌షాప్‌కు హాజరై, ప్రారంభోపన్యాసం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చించనున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలించనున్నారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ ఏర్పాటు చేశారు.

## కలలో కూడా ఊహించని విధంగా శిక్ష విధిస్తాం.. ఉగ్రవాదులకు ప్రధాని మోదీ హెచ్చరిక

జమ్మూకశ్మీర్‌లోని పహెల్గామ్‌లో అమాయక పర్యాటకులను బలితీసుకున్న ఉగ్రవాదులకు ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరిక చేశారు. కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామని అన్నారు. బీహార్‌లోని మధుబనిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని తొలిసారిగా కశ్మీర్ ఘటనపై స్పందించారు. ఇది పర్యాటకులపై జరిగిన దాడి కాదని, భారత్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఉగ్రవాదానికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారితో పాటు, దాడి వెనకున్న కుట్రదారులను కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని అన్నారు. అంతకుమునుపు.. ఉగ్రవాదానికి బలైన వారికి సంతాప సూచకంగా ప్రధాని ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం.. ప్రసంగిస్తూ ఉగ్రమూకలకు, వారిని ప్రోత్సహిస్తున్న వారికి గట్టి హెచ్చరికలు జారీ



చేశారు."వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు" అని మోదీ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు.పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది.

## పాకిస్తానీలు 48 గంటల్లో ఇండియా వదలి వెళ్లాలని కేంద్ర ఆదేశం..



పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పడానికి భారత్ సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే సింధు నదీ జలాలను పాకిస్తాన్‌కు సరఫరా కాకుండా నిలిపి వేసింది. దీంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. నీటిని ఆపి వేయడాన్ని తప్పుబడుతోంది. ఈ దెబ్బ నుంచి పాక్ కోలుకునే లోపే మరో దెబ్బ పడింది. కేంద్ర ప్రభుత్వం పాకిస్తానీలకు విసాలను రద్దు చేసింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. ఏప్రిల్ 27 నుంచి ఇండియాలోని పాకిస్తానీల వీసాలు రద్దు అవుతాయని వెల్లడించింది. పాకిస్తానీలు వీలైనంత త్వరగా ఇండియా వదిలి వెళ్లిపోవాలని ఆదేశించింది.ఇక, మెడికల్ వీసాలు 29వ తేదీ వరకే పని చేస్తాయని స్పష్టం చేసింది. వీసా డెడ్‌లైన్ కంటే ముందే పాకిస్తానీలు తమ సొంత దేశానికి వెళ్లిపోవాలని అంది. భారత పౌరులు ఎవ్వరూ పాకిస్తాన్‌కు వెళ్లవద్దని హెచ్చరించింది. పాకిస్తాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే వెనక్కు తిరిగి రావాలని పేర్కొంది. ఇక, భారత్ తీసుకున్న ఈ నిర్ణయాలతో పాకిస్తాన్ అల్లాడిపోతోంది. ప్రతి చర్యలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే భారత్‌తో ఉన్న అన్ని వ్యాపార సంబంధాలను తెంచేసుకుంది. వాఘా సరిహద్దును సైతం మూసేసింది. భారతీయులకు వీసాలను రద్దు చేసింది. భారతీయులు వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది.

## అలా అడిగి మరీ చంపారంటే ఎంతటి దారుణం.. ఉగ్రదాడిపై పవన్

నెల్లూరు, ఏప్రిల్ 24: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదనరావుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. గురువారం కావలి చేరుకున్న పవన్.. నేరుగా మధుసూదనరావు ఇంటికి వెళ్లి.. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆపై కుటుంబసభ్యులను పరామర్శించారు.



ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో కిరాతకంగా తూటాలు పేలిస్తే, దేశ వ్యాప్తంగా మధుసూదనరావుకు నివాళు లర్పించారన్నారు. ఈ సంఘటనను కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేకపోతున్నారని తెలిపారు. వారితో మాట్లాడినప్పుడు... ఆయన భార్య, పిల్లలు ఏం జరిగింది.. ఎలా జరిగిందో చెప్పారన్నారు.వాళ్లు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని మండిపడ్డారు. తాను మాట్లాడలేక పోతున్నానని.. రేపో, ఎల్లుండో మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని తెలిపారు. రేపు (శుక్రవారం) వైజాగ్ కూడా వెళుతున్నానని చెప్పారు. ఎంత శాడిస్టికల్‌గా, మెతడాలికల్‌గా, కోల్డ్ బ్లెడెడ్‌గా చంపేశారన్నారు. కాశ్మీర్ రెండేళ్లుగా ప్రశాంతంగా ఉందనే ఇంతటి దారుణానికి, కిరాతకానికి పాల్పడ్డారని మండిపడ్డారు. సమ్మర్‌లో షూటింగ్ కోసం కాశ్మీర్‌కు చాలా సార్లు వెళ్లానని.. అక్కడ పరిస్థితులు తనకు తెలుసన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పవన్ వెంట మంత్రులు ఆనం, నాదెండ్ల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు కావ్యా కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జాతీయనేత మధుకర్ ఉన్నారు.కాగా.. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మధుసూదన్‌రావు ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డ మధుసూదన్ ఫ్యామిలీతో కలిసి పహల్గామ్ విహారాయత్రకు వెళ్లారు. అయితే ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అతడు మృతిచెందాడు. బుధవారం రాత్రి మధుసూదన్ మృతదేహాన్ని చెన్నై ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా కావలికి తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపించారు. ఇక పెహల్గామ్ ఉగ్రదాడిలో మరో ఏపీ వాసి కూడా ప్రాణాలు కోల్పోయాడు. విశాఖకు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఉగ్రమూకల దాడిలో మృతిచెందాడు.

## ప్రధాని ఏపీ పర్యటన.. అధికారులకు మంత్రి నారాయణ సూచనలు


అమరావతి: ప్రధానమంత్రి నరేంద్రమోదీ మే2వ తేదీన రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని ఏర్పాట్లకు సంబంధించి ఎలాంటి లోటు పాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. ఇవాళ(గురువారం) సభ ఏర్పాటు చేసే వేదికను మంత్రి నారాయణ, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. అమరావతి రాజధాని పనులు పునః ప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతారని తెలిపారు. మే 2వ తేదీన మోదీ రాకకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రధాని పర్యటన సందర్భంగా 8 రోడ్డులను పోలీస్ అధికారులు గుర్తించారని.. ఎక్కడ ట్రాఫిక్ జామ్ నెలకొనకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ అన్నారు.ప్రధాని సభ కోసం వచ్చే వారు వాహనాలు పార్కింగ్ చేయడానికి 11 ప్రాం తాలను గుర్తించామని మంత్రి నారా యణ తెలిపారు. వైసీపీ హయాంలో గత ఐదు సంవత్సరాలు అమరావతి రైతులు ఇబ్బంది పడ్డారని చెప్పారు. కనీసం ముగ్గురు, నలుగురు అమరావతి రైతులను పిలిచి సన్మానించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించారని అన్నారు. ప్రధాని కేవలం గంటన్నర మాత్రమే అమరావతి పర్యటన కోసం సమయ ం ఇచ్చారని తెలిపారు. ప్రధాని మోదీ భద్రత దృష్ట్యా పటిష్ట చర్యలు చేపడుతున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు.అదనపు ల్యాండ్ పూలింగ్ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడ ుతున్నా మని మంత్రి నారాయణ చెప్పారు.



## స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

**మంగళగిరిలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం - 2025 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందుకున్న జిల్లా కలెక్టర్**

అనంతపురం(విజయ సారథి):స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అందుకున్నారు. గురువారం అమరావతి పరిధిలోని మంగళగిరిలో ఉన్న సీకే కన్వెన్షన్ హాల్ లో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం - 2025 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అందుకున్నారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఓడిఎఫ్ ప్లస్ కింద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తిస్థాయి నిర్వహించి అన్నింటినీ ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు అనంతపురం జిల్లా కలెక్టర్ కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డును బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఈ




మేరకు గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ కూడా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

## ప్రారంభానికి సిద్ధమవుతున్న జగ్గంపేట సామాజిక ఆరోగ్య కేంద్రం

కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా జగ్గంపేట శివారు జాతీయ రహదారి అనుకుని ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం 30 పడగల భవన నిర్మాణానికి నాబార్డ్ నిధుల నుండి 6 కోట్ల 57 లక్షలతో గత వైసీపీ ప్రభుత్వంలో మంజూర అయ్యి పనులు మొదలుపెట్టినప్పటికీని పూర్తి స్థాయిలో నిర్మాణం కాలేనందున ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే స్థానిక జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పూనుకొని తక్షణం ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో



పూర్తికాలేని పనులన్నీ చక చక జరుగుతున్నాయి. ఆసుపత్రి ఆవరణలో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు.అలాగే ఆసుపత్రి గేటు నుండి జాతీయ రహదారి వరకు కూడా సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడతారని అధికారులు తెలిపారు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం మే నెల మొదటి వారిలో ఉండవచ్చునని ఏపీఎం ఎస్ ఐ డి సి. ఏ ఈ పి. రాహుల్ బాబు విజయ సారధి ప్రతినిధికి తెలిపారు.

# సంపాదకీయం

శుక్రవారం 25-04-2025

## భారత్ యాక్షన్ షురూ..

కశ్మీర్ లోని పెహల్ గాంలో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కశ్మీర్ లోని పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్ర దాడి వెనుక దాయాదీ దేశం పాకిస్తాన్ హస్తం ఉందని నిర్ధారించిన భారత్? పాక్ తో సంబంధాలను పూర్తిగా నిలిపివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం జరిగిన భద్రతపై కేబినెట్ కమిటీ భేటీలో కేంద్రం ఈ నిర్ణయాన్ని తీసుకుంది. ఈ నిర్ణయంతో పాక్ తో భారత్ సంబంధాలు పూర్తిగా రద్దు అవుతాయి. పాక్ పౌరులను ఏ రకంగానూ భారత్ లోకి అనుమతించరు. అంతేకాకుండా పాక్ తో దౌత్యపరమైన సంబంధాలు కూడా పూర్తిగా నిలిచిపోనున్నాయి. భద్రతపై కేబినెట్ కమిటీ భేటీ ముగిసిన వెంటనే కేంద్రం తీసుకున్న నిర్ణయాలను భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ప్రస్తుతం భారత్ లో ఉన్న పాక్ పర్యాటకులతో పాటు ఇతరత్రా పనుల నిమిత్తం భారత్ వచ్చిన ఆ దేశ పౌరులు భారత్ ను వీడేందుకు కేవలం 48 గంటల వ్యవధిని ఇస్తున్నట్లు మిస్రీ తేల్చి చెప్పారు. అంటే.. గురు, శుక్రవారా ల్లోగా పాక్ పౌరులు భారత్ ను వీడాల్సి ఉంటుంది. ఇకపై భారత్ లోకి పాక్ పర్యాటకులను గానీ, ఇతరత్రా ఏ కారణాలతో అయినా గానీ ఆ దేశ పౌరులను అనుమతించేది లేదని కూడా తేల్చి చెప్పారు. అంతేకాకుండా భారత్ లోని పాక్ హై కమిషనర్ ను దేశం వదిలి వెళ్లిపోవాల్సింది ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. పాక్ ఇప్పటిదాకా కొనసాగుతున్న భారత సంబంధాలు పూర్తిగా స్తంభించనున్నాయి. ఇరు దేశాల మధ్య ఉన్న అటారీ-వాఘా సరిహద్దును తక్షణవే మూసివేస్తున్నట్లుగా మిస్రీ వెల్లడించారు. అంతేకాకుండా ఇరు దేశాల మధ్య అమలు అవుతున్న సింధూ జలాల ఒప్పందాన్ని కూడా తక్షణమే నిలిపివేస్తున్నట్లుగా కూడా కేంద్రం నిర్ణయం తీసుకుందని ఆయన ప్రకటించారు. జమ్మూకశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి వెనుక పాకిస్తాన్ ఉందని భారత్ నిర్ధారణకు వచ్చింది. ఆదేశంపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉగ్రదాడి వెనుక పాకిస్తాన్ హస్తం ఉందన్న దానికి తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. 1960లో ఒప్పందం చేసుకున్న సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల ఈ చర్య తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇస్లామాబాద్‌లోని భారతీయ హైకమిషన్‌ను మూసివేయాలని నిర్ణయించారు, అలాగే పాకిస్తాన్ నుంచి భారత దౌత్యవేత్తలను వెనక్కి రప్పించాలని నిర్ణయించారు. భారత్‌లో ఉన్న పాకిస్తాన్ సైనిక సలహాదారులను "పర్సోనా నాన్ గ్రాటా" గా ప్రకటించారు, వారిని దేశం విడిచి వెళ్లమని ఆదేశించారు. పాకిస్తాన్‌తో అన్ని నయతంత్ర సంబంధాలను తెంచుకునే దిశగా పరిశీలన చేస్తున్నారు. పాక్ హైకమిషనర్‌ను ఇండియా నుంచి పంపించేయాలని నిర్ణయించారు. పెహల్ గాం ఉగ్ర దాడి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల మార్గదర్శకత్వంలోనే జరిగిందని, దాడికి పాకిస్తాన్ సైన్యాధిపతి నుంచి కూడా పూర్తిగా సహకారం అందిందన్న ఆధారాలు కూడా లభ్యమయ్యాయి. దీంతోనే ఈ దాడిని ఈజీగా తీసుకోరాదన్న నేపథ్యంలో కేంద్రం కఠిన నిర్ణయాన్ని తీసుకుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. పహల్గామ్‌లో జరిగిన దారుణ ఉగ్రదాడి వెనుక ఉన్నది తామేనంటూ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించుకోవడంతో, ఈ సంస్థ మళ్లీ వార్తల్లోకి వచ్చింది. ఈ దాడిలో 25 మందికి పైగా పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనతో 'టీఆర్ఎఫ్' గురించి మరోసారి చర్చ మొదలైంది. అసలు ఈ టీఆర్ఎఫ్ ఎవరు? దీని వెనుక ఎలాంటి శక్తులు పనిచేస్తున్నాయి? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. 2019 ఆగస్టులో కేంద్రం ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత పాక్ ప్రోత్సహంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ, పాకిస్థాన్ ఉగ్రసంస్థ లష్కరే తోయిబాకు అనుబంధంగా పనిచేస్తున్నట్టు గుర్తించారు. ఏర్పడిన తక్కువ సమయంలోనే ఈ సంస్థ కశ్మీర్ లో తన ఉనికిని చాటుకుంది. హిజ్బుల్ ముజాహిదీన్, జైషే మహ్మద్ లాంటి ఉగ్ర సంస్థల సభ్యులను టీఆర్ఎఫ్‌లో చేర్చుకుని, దాడులకు సరికొత్త వ్యూహాలను రచించింది. భారత హోంమంత్రిత్వ శాఖ 2023 జనవరిలో ఈ సంస్థను చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ప్రకారం నిషేధించిందిఈ సంస్థకు షేక్ సజ్జాద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, బాసిత్ అహ్మద్ దార్ ఆపరేషనల్ చీఫ్‌గా వ్యవహరించారు. ట్రెండింగ్ సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని, ఈ సంస్థ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన హింసను రెచ్చగొడుతోంది. కాశ్మీరీ పండిట్లు, స్థానిక పోలీసులు, కార్మికులు, పర్యాటకులు, వ్యాపారస్తులు వంటి సాఫ్ట్ టార్గెట్లను ఎంచుకుని హింసకు పాల్పడుతోంది. తాజాగా పహల్గామ్‌లో జరిగిన దాడి ఈ వ్యూహానికే ఉదాహరణగా చెబుతున్నారు. 2018లో ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ పాకిస్థాన్‌ను గ్రే లిస్ట్‌లో పెట్టడంతో, లష్కరే తోయిబా తరఫున పాక్ గూఢచార సంస్థ (ఐఎస్ఐ) ఈ టీఆర్ఎఫ్‌ను సృష్టించిందని విశ్లేషకులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా దృష్టి మరల్చేందుకే కొత్త పేరుతో పాత ఉగ్ర సంస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి పాక్ ఈ వ్యూహానికి తెరతీసింది. ఈ సంస్థ గతంలో గందర్‌బల్‌లో ఓ వైద్యుడితో పాటు కార్మికులు సహా ఏడుగురిని పొట్టనబెట్టుకుంది. అంతేకాకుండా 2020లో కుప్వారా సెక్టార్‌లో జరిగిన పోరులో ఐదుగురు భారత జవాన్లు వీరమరణం పొందడం కూడా ఇదే సంస్థ పనే. ప్రస్తుతం అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో ఈ సంస్థ కార్యకలాపాలపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ప్రత్యేక దృష్టి పెట్టాయి. పహల్గామ్ ఘటన తర్వాత ఈ సంస్థపై మరింత నిఘా పెంచారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణకు సత్వర చర్యలు చేపట్టండి.

### జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



నంద్యాల(విజయ సారథి):రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఎఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ఆత్మకూరు డిఎస్పీ రామాంజనేయులు, ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఎన్హెచ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత జిల్లా రహదారి భద్రతా సమావేశంలోనే నంద్యాల జిల్లా నేషనల్ హైవే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించినప్పటికీ ఇంకా పూర్తి చేయలేదని... వాటిని త్వరితగతిన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల మున్సిపల్ కమిషనర్ ను జెసి ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్స్, మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ వెలుగుల ఏర్పాటు పనులు, నేషనల్ హైవే పరిధిలో అవసరమై గుర్తించిన ప్రదేశాల్లో బ్యారికేడ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఎన్హెచ్ 40 చాబోలు సమీపంలో ప్రమాదాల నివారణ కోసం బ్యారికేడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. అలాగే శాంతిరాం ఆసుపత్రి దగ్గర కూడా బ్యారికేడ్స్ తో పాటు ఇల్యూమినేషన్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రైతునగరం రోడ్డు వైపు ఉన్న పాట్ హోల్స్ అన్నిటిని క్లియర్ చేసామని ఆర్ అండ్ బీ ఎస్ఈ జాయింట్ కలెక్టర్ కు వివరించారు. అహోబిలం బైపాస్ రోడ్డు నుండి నంద్యాలకు వచ్చే వాహదారులు ఆపోజిట్ దారిలో రావడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం వుందని వాటి నివారణ కోసం సి-కర్వ్ బ్లాక్స్ ఏర్పాటు చేయాలని, చిన్నకందుకూరు రోడ్డు దగ్గర కూడా సర్వీసు రోడ్డులో వెళ్లకుండా ఆపోజిట్ దారిలో వెళ్తున్నారని, అదే విధంగా చాగలమర్రి గ్రామం మద్దూరుమెట్ట దగ్గర కూడా వాహనదారులు సర్వీసు రోడ్డులో వెళ్లకుండా ఆపోజిట్ రావడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆళ్లగడ్డ డిఎస్పీ వివరించగా క్షేత్ర స్థాయి పరిశీలించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎన్హెచ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కుల్లూరు రాస్తా దగ్గర ఒక్కవైపు మాత్రమే స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారని ఇంకొక వైపు కూడా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, ఆల్ఫా కాలేజ్ దగ్గర ఆర్టీసీ బస్సులు సూచించిన ప్రదేశంలో నిలబడేలా చూడాలని ఆళ్లగడ్డ డిఎస్పీ జాయింట్ కలెక్టర్ ను కోరారు. జిల్లాలో మొత్తం 23 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని అందులో 11 పూర్తి కాగా, ఇంకా 12 పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డోన్ మండలం ఉంగరాలగుండ్ల దారిలో రైలింగ్ పెండింగ్ ఉందని అందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్హెచ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ×మిరహదారి ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చేలా ఐరాడ్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. డోన్ ఎన్హెచ్ 40 ప్రాంతంలో ప్రమాదాల నివారణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కోరారు. హిట్ అండ్ రన్ కేసుల వివరాలను ఎప్పటికపుడు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందేమార్ట్ పార్కింగ్ స్థలంలో ఇతర వస్తువులు ఉంచడం వల్ల పార్కింగ్ కు ఇబ్బంది అవుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, నూనెపల్లె జంక్షన్ నుండి అయ్యలూరు మిట్ట వరకు మెరుగైన విద్యుత్ సరఫరా లేవని వాటిని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నంద్యాల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మీద మార్కింగ్స్ వేయాలని, కొన్ని ప్రాంతాల్లో డస్ట్ బిన్స్ రోడ్డు మీద పెడుతున్నారని వాటికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నగరంలోకి హెవీ లోడ్ వాహనలు ఏ సమయంలో రావాలి అనే బోర్డులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా తర్ధూరు, నాగలూటి ప్రాంతంలో అప్రోచ్ రోడ్డుకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని పోలీసు వారు కోరారు.

# పారిశుద్ధ్య కార్యక్రమం

### స్వచ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమములో భాగంగా క్షేత్రంలో పారిశుద్ధ్య కార్యక్రమం

### పారిశుద్ధ్య కార్యక్రమానికై క్షేత్రపరిధిని 6 జోన్లు మరియు 11 సెక్టార్లుగా విభజన

### మొత్తం 66 ప్రదేశాలలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్యక్రమము





శ్రీశైలం(విజయ సారథి):స్వచ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమములో భాగంగా గురువారం క్షేత్ర పరిధిలో విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. గతములో వలెనే ప్రతీ గురువారము క్షేత్రపరిధిలో ఈ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముందుగా గంగాధర మండపం నుంచి నందిగుడి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడంపారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో పలు ప్రధాన రహదారులు గంగాధరమండపం నుంచి తూర్పువైపున నందిగుడి వరకు గల ప్రదేశం, దక్షిణం వైపున అలంకారేశ్వరాలయం గల ప్రదేశం, దర్శన క్యూకాంప్లెక్సు, విరాళాల సేకరణ కేంద్ర ప్రాంగణం మరియు పరిసరాలు, అన్నప్రసాద వితరణ భవన పరిసరాలు, సి.ఆర్.ఓ కార్యాలయ పరిసరాలు, దేవస్థానం వైద్యశాల పరిసరాలు, గంగాగౌరీసదన్ పరిసరాలు, మల్లికార్జునసదన్ పరిసరాలు, గణేశసదన్ పరిసరాలు, టూరిస్ట్ బస్టాండ్ పరిసరాలు, సెంట్రల్ పార్కింగ్ ప్రదేశం, మల్లమ్మ కన్నీరు పరిసరాలు, పంచమఠాల పరిసరాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిసరాలు, సర్వతోభద్రవన పరిసరాలు, కల్యాణకట్ట పరిసరాలు, పాతాళగంగ పాతమెట్ల మార్గం, ఆర్టీసి బస్టాండు, సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయం, పాతాళగంగమెట్లమార్గం, పాతాళగంగ స్నానఘట్టాలు, భ్రమరాంబా అతిథిగృహ పరిసరాలు, సాక్షిగణపతి ఆలయ పరిసరాలు, హాటకేశ్వరాలయ పరిసరాలు, శిఖరేశ్వర ఆలయ పరిసరాలు మొదలైన 66 చోట్ల పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం ?????.ఈ కార్యక్రమములో దేవస్థానం సిబ్బందితో పాటు పలువురు శివసేవకులు కూడా పాల్గొననున్నారు.

## నిత్యకళారాధన – తోలుబొమ్మలాట

శ్రీశైలం(విజయ సారథి):దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీ వై.వి. నరసింహారావు, పోరుమామిళ్ళ, కడప జిల్లా వారిచే రామాయణం -సుందరకాండ పై తోలుబొమ్మలాట కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ తోలుబొమ్మలాట కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో కథకులుగా . నరసింహారావు వ్యవహరించగా, గాత్ర సహకారాన్ని వి. రమణరావు, కొండమ్మ, రమణమ్మ, కె. నాగేశ్వరరావు, వి. చిరంజీవి తదితరులు అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.




# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణంకోసం దేవస్థానం గురువారం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా సర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## కాట్రావులపల్లి ఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్ గా కాకరపల్లి కామేశ్వరరావు కి శుభాకాంక్షలు

### తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్..

.జగ్గంపేట(విజయ సారథి):కాకినాడ జిల్లా జగ్గంపేట జగ్గంపేట మండలం కాట్రావులపల్లి ఫిషర్ మాన్ సొసైటీ ఎన్నికలు బుధవారం అర్ధరాత్రి వరకు జరిగాయి. ఈ ఎన్నికల్లో చైర్మన్ గా కాకరపల్లి కామేశ్వరరావు విజయం సాధించిన అనంతరం గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కామేశ్వరరావు అభినందించిన ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కామేశ్వరరావు ప్యానెల్ లోని 9 మంది డైరెక్టర్లు విజయం సాధించారు. వైస్ చైర్మన్ గా పల్లపాటి కామరాజు, సెక్రెటరీగా కానేటి కృష్ణ లను ఎన్నుకున్నారు. విజయం సాధించిన డైరెక్టర్ల పేర్లు కాకరపల్లి కామేశ్వరరావు, కాటే గంగారావు, కానేటి కృష్ణ, చీకట్ల వీరభద్రరావు, పల్లపాటి కామరాజు, పులప కూర చంద్రరావు, మాదబోయిన మురళీకృష్ణ, రొయ్య రాంబాబు, వల్లూరి సూరిబాబు విజయం సాధించారు. వీరందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ గా విజయం సాధించిన కాకరపల్లి కామేశ్వరరావు ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు.



## ఫోక్సో కేసులో మూడు సంవత్సరాల జైలు శిక్ష

విజయవాడ(విజయ సారథి ప్రతినిధి సిరివెళ్లనాగరాజు):మైనర్ బాలికలతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 20000 వేల రూపాయలు జరిమానా విధించిన న్యాయస్థానం. ఫిర్యాది కృష్ణలంక పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక స్కూల్ ఐదవ తరగతి చదువుతున్నట్లు, ప్రతి రోజు ఉదయం 9 గంటల సమయంలో తన తమ్ముడితో కలిసి ఇంటి నుండి స్కూల్ కి వెళ్ళి సాయంత్రం 4 గంటల సమయంలో స్కూల్ నుండి ఇంటికి బయలుదేరి వస్తున్నట్లు ఈ క్రమంలో ది. 05.07.2019 తేదీన సాయంత్రం ఫిర్యాది తన తమ్ముడు మరియు మిత్రులతో కలిసి ఇంటికి వెలుతున్న సమయంలో ఒక వ్యక్తి సదరు బాలికను మరియు బాలిక స్నేహితుల ప్రైవేట్ పార్ట్ లను ఒకరికి తరువాత ఒకరిని (8 మంది బాలికలను) గట్టిగా నొక్కినట్లు ఎందుకు అలా చేస్తున్నావ్ ఎవరునువ్వు అని అడిగిన బాలుడిని మెడపట్టుకుని పైకి లేపి కింద పడవేసినట్లు వెంటనే వారు భయంతో అక్కడ నుండి పారిపోయి ఇంటికి వెళ్ళి తల్లి దండ్రులకు జరిగిన విషయం చెప్పి తల్లిని వెంట పెట్టుకుని కృష్ణ లంక పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదుపై కృష్ణ లంక పోలీసు వారు క్రైమ్ నెంబర్ 333/ 2019 యు/ఎస్ 354, 506 ఐపిసి సెక్షన్ 8 ఆఫ్ పోక్సో యాక్ట్ గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించిన్నారు. దర్యాప్తులో భాగంగా ది 08.07.2019 తేదీన నిందితుడైన పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు గ్రామానికి చెందిన పాటల డేవిడ్ పవన్ కుమార్ (37 సం.) ను అప్పటి కృష్ణలంక ఎస్. ఐ.బి.సత్యనారాయణ గారు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది. విచారణ అనంతరం నిందితుడు అయిన పాటల డేవిడ్ పవన్ కుమార్ (37 సం.) పై నేరం ఋజువైనందున విజయవాడ పోక్సో కోర్ట్, జడ్జి శ్రీమతి వి.భవానీ గారు నిందితుడుకి మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 20000 వేల రూపాయలు జరిమాన విధించడం జరిగింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి వి.కృష్ణ వేణి గారు, శ్రీ సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వరరావు గారు, ప్రస్తుత కృష్ణలంక పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్.వి.వి.నాగరాజు గారు అప్పటి కృష్ణలంక ఎస్. ఐ.బి.సత్యనారాయణ గారు మరియు, సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 23 మంది సాక్షులను విచారించడం జరిగింది.

# బాహుబలి సభకు భారీ ఏర్పాట్లు

వరంగల్, ఏప్రిల్ 24, 25 ఏళ్ల వైభవాన్ని చాటిచెప్పేలా అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తోంది గులాబీ పార్టీ. బాహుబలి వేదిక.. ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసేలా ప్రదర్శనలు.. ఇలా చెప్పుకుంటే పోతే ఎన్ని విశిష్టతలు ఉండబోతున్నాయని భారతీయ రాష్ట్ర సమితి పార్టీ సంకేతాలు ఇస్తోంది. పోరాటాల పురిటిగడ్డ వరంగల్ వేదికగా కనీవినీ ఎరుగని రీతిలో జనసమీకరణ చేసి తమ సత్తా చాటుతామంటోంది కారు పార్టీ. ఇంతకీ ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయి.వరంగల్‌ను సెంటిమెంట్‌గా భావిస్తున్న గులాబీ పార్టీ.. మూడు జిల్లాల సరిహద్దు అయిన ఎల్కతుర్తి దగ్గర రజతోత్సవ మహాసభ నిర్వహించేందుకు పార్టీ ప్లాన్ చేసింది. ఏప్రిల్ 27వ తేదీన జరగబోయే ఈ మహాసభకు ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల సరిహద్దు ప్రాంతం వేదికైంది. తమ సత్తా ఏంటో ఈ సభ ద్వారా చాటుతామంటోంది కారు పార్టీ కేడర్. సభకు సుమారు పది లక్షల మంది కార్యకర్తలు వస్తారని పార్టీ అంచనా వేస్తోంది. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చే జనాలకు ఏ మాత్రం ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్లాన్ ప్రకారం ఏర్పాట్లు జరుగుతున్నాయి. సమయం దగ్గర పడుతుండటంతో పనులు వేగవంతంగా సాగుతున్నాయి.మొత్తం 1213 ఎకరాల్లో బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందులో 159 ఎకరాల్లో సభా ప్రాంగణం. 5 ఎకరాల విస్తీర్ణంలో సభా వేదిక ఉంటుంది. ఐదు వందల మంది కూర్చునేలా బాహుబలి వేదిక నిర్మాణమవుతోంది. సభకు వెనుకాలే 4 ఎకరాలు వీఐపీ పార్కింగ్‌కు కేటాయించారు. ఇక 150 ఎకరాల్లో పబ్లిక్, ఎఎఖ, ప్రెస్ సహా ఉద్యమకారులకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. మిగిలిన స్థలాన్ని భోజన వసతి, పార్కింగ్ కోసం కేటాయించారు. ఎటువైపు నుంచి వచ్చే వాహనాలు అటువైపే పార్క్ చేసేలా.. ఐదు ప్రాంతాల్లో పార్కింగ్‌కు ఏర్పాటు చేస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పది లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల వాటర్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచనున్నారు.రాజకీయ పార్టీలు పెట్టే బహిరంగ సభలకు కొంత డబ్బులు ఖర్చు అవ్వడం కామన్ విషయమే. ఇక ఎన్నికల సమయంలో పెట్టే భారీ బహిరంగ సభలకు అయితే కోట్లల్లో ఖర్చు అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో భారీ బహిరంగ సభలకు కేరాఫ్ అడ్రస్ కచ్చితంగా భారత రాష్ట్ర సమితినే. ఉద్యమ కాలం నుంచి అధికారంలో ఉన్న ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చున్న బహిరంగ సభలు నిర్వహించడంలో ఆ పార్టీ ప్రత్యేకత వేరు. మిగతా రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలోనే బహిరంగ సభలో నిర్వహిస్తే బీఆర్ఎస్ మాత్రం కనీసం ఏడాదికి ఒకటి రెండు బహిరంగ సభలో నిర్వహిస్తూ వస్తుంది. అధికారంలో ఉండగా కొంగర కలాన్‌లో ఐదు లక్షల మందితో పెద్ద ఎత్తున సభ నిర్వహించి సక్సెస్ చేసింది. అధికారంలో ఉండగానే రైతు మహాసభ నిర్వహించింది. ఇక వరంగల్లో ఉద్యమ కాలంలో పోరుగర్జన, సింహ గర్జన లాంటి సభలను లక్షలాది మందితో సక్సెస్ చేసుకుంది. కానీ ఇప్పుడు అంతకు మించి అంటూ మరోసారి గులాబీ సత్తా చాటేందుకు ముందుకు వస్తుంది బీఆర్ఎస్.తనకు అచ్చి వచ్చిన వరంగల్‌లోనే మరో అతి భారీ బహిరంగ సభకు తెరలేపింది. ఏప్రిల్ 27వ తేదీన పార్టీ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ సందర్భంగా ఈ బాహుబలి బహిరంగ సభ జరగనుంది. ఇందుకోసం 10 లక్షల మందిని సమీకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది గులాబీ పార్టీ. అయితే జన సమీకరణం పక్కన పెడితే ఖర్చు కూడా బాహుబలి స్థాయిలోనే కనిపిస్తుంది. ఇప్పటికే అధికారికంగా ప్రతి నియోజకవర్గానికి 25 లక్షల రూపాయలు పార్టీ తరఫున చెక్కులు విడుదల చేశారు. ఈ అమౌంట్ దాదాపుగా రూ. 30 కోట్లు. దీంతోపాటు 1200 ఎకరాలను రైతుల దగ్గర లీజుకు తీసుకుంది పార్టీ. ఈ 1200 ఎకరాల్లో చదును చేయడం, బారికేడ్లు వేయడం, రోడ్లు వేయడం, స్టేజ్, గెస్ట్ ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఇలా కేవలం సభాస్థల వద్ద మరొక 20 నుంచి 25 కోట్ల రూపాయలు ఖర్చే అవకాశం కనిపిస్తుంది.వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా 500 మంది ఆర్టిస్టులతో వాల్ రైటింగ్ నిర్వహిస్తుంది పార్టీ. ఏప్రిల్ 20వ తేదీన మొదలుపెట్టి వారం రోజులపాటు అంటే బహిరంగ సభ జరిగే 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా గులాబీ జెండాలు ఫ్లెక్సీలు, హోర్డింగులు పెట్టించనుంది. వీటితోపాటు పేపర్లు టీవీల్లో అడ్వర్టైజ్మెంట్ లు కూడా.. వీటి కోసం మరొక 20 ? 25 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇక జన సమీకరణ కోసం ఇప్పటికే ఆర్టీసీకి రూ. 9 కోట్లు చెల్లించింది భారత రాష్ట్ర సమితి. వీటితోపాటు ప్రైవేటు వాహనాలు. మధ్యలో వారికి భోజనాలు, సభా స్థలం వద్ద పది లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల వాటర్ ప్యాకెట్లు, కూలర్లు ఇలా వీటన్నింటికీ మరో పాతి కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇలా గులాబీ బాహుబలి బహిరంగ సభ కోసం దాదాపు రూ. 100 కోట్ల దాకా ఖర్చు పెట్టనుంది పార్టీ. ఈ లెక్కన తెలుగు రాష్ట్రాల్లో జన సమీకరణ పరంగా చూసిన, ఖర్చుపరంగా చూసిన ఇదే భారీ బహిరంగ సభ.ఈ బహుబలి సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నేతలంతా ఏర్పాట్లలో బిజీ బిజీగా ఉన్నారు. సభా ఏర్పాట్ల దగ్గర నుంచి జనసమీకరణ వరకు అనేక కమిటీలు ఏర్పాటు చేసుకుని సమన్వయంతో పనిచేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ నేతలు సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## ఒక్కొ మార్కుతో లక్షా 85 వేల మంది ఫెయిల్

హైదరాబాద్, ఏప్రిల్ 24, తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఒక్క మార్కు తేడా అనేకమంది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపింది. బోర్డు వర్గాల ప్రకారం, దాదాపు 1.85 లక్షల మంది విద్యార్థులు ఒక్క మార్కు తేడాతో ఉత్తీర్ణత సాధించలేకపోయారు. ఇది విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆవేదనను కలిగించింది. ఈ ఏడాది మొత్తం ఉత్తీర్ణత శాతం 71.37గా నమోదైంది. ఇందులో బలమైన ప్రదర్శన కనబర్చిన గురుకుల విద్యా సంస్థలు 83.17 శాతం ఉత్తీర్ణతతో ముందున్నాయి. అంతేకాకుండా, కొన్ని కళాశాలల్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులు మెరిశారు. బైపీసీ స్ట్రీమ్‌లో ఓ విద్యార్థిని 997 మార్కులతో టాప్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఎంపీసీలో నలుగురు విద్యార్థులు 996 మార్కులు సాధించారు. దేవరకొండ గిరిజన సంక్షేమ పాఠశాలలో చదివిన విద్యార్థిని కూడా బైపీసీలో 996 మార్కులు సాధించడం విశేషం.ఇదిలా ఉంటే.. 1.85 లక్షల మంది ఫెయిల్ కావడంపై విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారు చెప్పినట్లు, గ్రేస్ మార్కులు, రీ?వెల్యూయేషన్ విధానాలపై స్పష్టత అవసరం. అలాగే, విద్యార్థుల మెరుగైన మానసిక స్థితిని పరిగణలోకి తీసుకుని, మరింత హృదయపూర్వక పరీక్షా విధానం అవసరమని సూచిస్తున్నారు. రీవాల్యువేషన్, రీకౌంటింగ్‌లో ఇందులో చాలా మంది పాస్ అయ్యే అవకాశం ఉంది.ఇక మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని అధికారులు ప్రకటించారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ మే మొదటి వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇందులో ఫెయిల్ అయిన విద్యార్థులు ఫాస్ అయ్యే అవకాశం ఉంది.

## ప్రాణాలు తీస్తున్న కల్తీ కల్లు

నిజామాబాద్, ఏప్రిల్ 24,తెలంగాణలో కల్తీ కల్లు ప్రవాహం.. విచ్చలవిడిగా సాగుతోంది. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నా కొన్ని ప్రాంతాల్లో అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.తెలంగాణలో ప్రధానంగా మూడు రకాల కల్లు అందుబాటులో ఉంటుంది. తాటి, ఈత, ఖర్జూర చెట్ల నుంచి కల్లు తీస్తారు. చెట్ల నుంచి సహజంగా ఉత్పత్తయ్యే కల్లుతో సమస్య ఏం లేదు. కానీ కొందరు రసాయనాలు ఉపయోగించి.. కృత్రిమంగా కల్లు తయారు చేస్తున్నారు. ముఖ్యంగా పెద్దగా నగదు ఖర్చు పెట్టలేని పేదలే కల్లు తాగుతూ ఉంటారు. అలాంటివారు కల్తీ కల్లు తాగి చిత్రవిచిత్రమైన లక్షణాలతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో జోరుగా 'కల్తీ' కల్లు మాఫియా రెచ్చిపోతోంది. మోతాదుకు మించి రసాయనాలు కలిపి తయారు చేస్తున్న ఈ కల్లును తాగుతున్న అమాయక కూలీలు, పేదలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఎప్పటికప్పుడు కల్లు అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి పరీక్షలు నిర్వహించాల్సిన తెలంగాణ అబ్కారీ శాఖలో కొందరు అధికారులు వారిచ్చే ముడుపులు పుచ్చుకుని నోరు మెదపడం లేదనే ఆరోపణలున్నాయి.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 30కి పైగా కల్లు దుకాణాలు నడుపుతున్నారు. కొంత మంది వ్యాపారులు.. రసాయనాలతో కల్లు తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో క్లోరోహైడ్రేట్, డైజోఫామ్, ఆల్ప్రాజోలమ్, వైట్ పేస్ట్ వంటి ప్రమాదకరమైన రసాయణాలను వినియోగించి కల్తీ కల్లును తయారు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఈ కల్తీ కల్లు తాగి శేరిలింగంపల్లి పరిధిలో వందల సంఖ్యలో అనారోగ్యానికి గురయ్యారు.ఇటీవల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లు తాగి పలువరు ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై మీడియాలో వరుస కథనాలు రావడంతో.. రాష్ట్రవ్యాప్తంగా కల్తీకల్లు మూలాలపై యాక్షన్ మొదలు పెట్టింది అధికార యంత్రాంగం. అయితే రాష్ట్రమంతా కల్లు దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు శాంపిల్స్ సేకరించినా.. శేరిలింగంపల్లి ఎక్సైజ్ అధికారులు మాత్రం ఇంత పెద్ద అంశాన్ని లైట్‌గా తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. స్టేషన్ సీఐ సెలవులో ఉండటంతో ఎస్ఐలే బాసులుగా మారిపోయారు. తాము చెప్పిందే చట్టం అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఇంచార్జ్ సీఐను సైతం పక్కనబెట్టి వారే పెత్తనం సాగిస్తున్నారని ఎక్సైజ్ శాఖలోనే చర్చ జరుగుతుంది.ఇంతమంది ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా శేరిలింగంపల్లి ఎక్సైజ్ అధికారులు కల్తీ కల్లును ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదు..? తరచుగా తాము శాంపిళ్లు సేకరిస్తామని చెబుతున్న అధికారులు.. ఎన్ని షాపులపై కేసులు పెట్టారో తెలుపమంటే మాత్రం.. తప్పించుకుంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఈ అంశంపై కలగజేసుకుని.. క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకుని.. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మాస్టారు... మాస్టార్ మీరు సూపర్

మహబూబాబాద్, ఏప్రిల్ 24, తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఒకప్పుడు విద్యా కేంద్రాలుగా వెలుగొందిన ఈ బడులు, నేడు తల్లిదండ్రుల ప్రైవేట్ మోజుతో కళ తప్పిపోతున్నాయి. గ్రామంలో ఒకరు తమ పిల్లలను ఆంగ్ల మాధ్యమం పేరుతో లక్షలు గుమ్మరిస్తుంటే, మిగిలిన వారు కూడా అదే బాటలో పరుగెడుతున్నారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతున్నా.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. పక్కింటి వారిని చూసి తమ పిల్లలను ప్రైవేట్ పరం చేసే ధోరణి సమాజంలో వేళ్లూనుకుపోయింది.నెలనెలా లక్షల జీతం తీసుకునే వారికి ఇది పెద్ద భారం కాకపోయినా, రోజువారీ కూలీ చేసుకునే పేద తల్లిదండ్రులకు ఇది పెను భారంగా అవుతుంది. అయినా.. సమాజంలో తమ స్థాయిని నిలబెట్టుకోవడం కోసం వారు అప్పులు చేసి మరీ ప్రైవేట్ బడులకు తమ పిల్లలను పంపుతున్నారు. "ఒక గొర్రె బాయిలో పడితే మిగతా గొర్రెలు కూడా దాని వెంటే వెళ్తాయి" అన్న చందంగా.. ఊరైనా పట్టణమైనా ఇదే పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది. ఎలాగైనా తమ బడిని నిలబెట్టుకోవాలనే తపనతో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళ్లెం వీరారెడ్డి చేసిన ప్రయత్నం మాత్రం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. బడిబాట కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఆయన తన ఉపాధ్యాయ బృందంతో కలిసి ఉపాధి హామీ పనులకు వెళ్లారు. అక్కడ కూలీ చేస్తున్న తల్లిదండ్రులను కలుసుకొని.. చేతులు జోడించి వేడుకున్నారు. "అయ్యా, అమ్మా.. ప్రభుత్వ బడుల్లో ఎంతో అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు. మీరు కష్టపడి సంపాదించిన డబ్బును ప్రైవేట్ బడులకు వృథా చేయకండి. మీ పిల్లలను మా బడిలో చేర్పించండి. ఒకవేళ మా చదువులో లోపం ఉంటే మమ్మల్ని నిలదీయండి" అని ఆయన ఆవేదనగా విన్నవించారు.


## కొండగట్టులో కోతులు



కరీంనగర్, ఏప్రిల్ 24, జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వాం దేవస్థానానికి ప్రతి రోజూ పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. ఇతర రాష్ట్రాల నుంచీ.. ఇక్కడికి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. ఇక్కడ కొండపైన కొలువై ఉన్న అంజనేయస్వామి ఆలయానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. ఇక్కడ చాలా యేళ్లుగా కోతులు ఉన్నాయి. అయితే.. గతంలో.. కొండపైన భారీ వృక్షాలు.. వివిధ రకాల పండ్ల చెట్లు ఉండటంతో.. ఎలాంటి సమస్య రాలేదు. అయితే అటవీ విస్తీర్ణం తగ్గడంతో పాటు పండ్ల చెట్లు కనుమరుగువుతున్నాయి. దీంతో కోతులన్నీ ఇక ఆలయానికి చేరుకుంటున్నాయి. మొత్తం ఆలయ పరిసర ప్రాంతాల్లోనే కోతులు సంచరిస్తున్నాయి. 15 యేళ్లుగా కోతులు భక్తులను ముప్పితిప్పలు పెడుతున్నాయిఈ నేపథ్యంలోనే కోతుల ఆహారం కోసం గతంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. కొండ కింద.. మంకీ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేశారు. ఇందులో వివిధ రకాల పండ్ల మొక్కలు పెంచి.. వాటిని అక్కడికి తరలిస్తామని నిర్ణయం తీసుకున్నారు. కానీ, కేవలం బోర్డు మాత్రమే ఏర్పాటు చేశారు. తరువాత ఇక్కడ ఎలాంటి పండ్ల మొక్కలు నాటలేదు. ఆహారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో కోతులన్నీ కొండపైన తిష్ట వేస్తున్నాయి. కొండ సమీపంలో చెట్లు ఉన్నా.. అధికంగా కలప చెట్లు ఉంటాయి. పండ్ల చెట్లు లేవు. దీని కారణంగా భక్తులను వానరాలు టార్గెట్ చేస్తున్నాయి. కడుపు నింపుకోవడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నాయి. భక్తుల చేతిలో ఏం ఉంటే.. అవి ఎత్తుకొని వెళ్తున్నాయి.ఇక్కడ ప్రసాదం తీసుకోవాలంటే.. భక్తులు భయపడుతున్నారు. అంతేకాకుండా చాలా మంది భక్తులు స్వామి వారి సన్నిధిలో గడుపుతారు. వంట చేసుకోవడం కూడా ఇబ్బందిగా ఉంది. ఆహార పదార్థాలు ఎత్తుకొని వెళ్తున్నాయి. భక్తులు చేతిలో కర్ర పట్టుకొని కాపాలా ఉంటున్నారు. ముఖ్యంగా కొండగట్టులో ఎలాంటి పండ్ల చెట్లు లేకపోవడంతో భక్తులు ఇచ్చే ఆహారంపై ఆధారపడి జీవిస్తున్నాయి. ఎండకాలంలో.. ఆహారం కోసం మరింత ఇబ్బంది పడుతున్నాయి.అయితే, కొంత మంది భక్తులు.. ఇక్కడికి వచ్చి వివిధ రకాల పండ్లు ఇక్కడికి వచ్చి కోతులకు పెడుతున్నారు. కానీ.. అ ఏమాత్రం సరిపోవడం లేదు. సహజంగానే హనుమాన్ ఆలయాల వద్ద ఎక్కువగా కోతులు ఉంటాయి. వాటికి కడుపు నింపేందుకు అధికారులు ఎలాంటి ఆలోచన చేయడం లేదని భక్తులు మండిపడుతున్నారు. పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు నాటి.. కోతుల జోన్ ఏర్పాటు చేసి వాటికి ఆహారాన్ని అందించాలని భక్తులు కోరుతున్నారు. ప్రతి రోజూ ఇక్కడ కోతులు రంగం చేస్తున్నాయి. ఒక్కసారి కోతి పైకి వస్తే.. చేతిలో ఏం ఉన్న వదిలిపెట్టి వెళ్తారు. గతంలో చేతిలో ఉన్న బ్యాగ్‌లు, సెల్‌ఫోన్లు ఎత్తుకెళ్లిన సందర్భాలు ఉన్నాయి. వాటిని మళ్లీ కోతుల నుంచీ తీసుకోవడానికి భక్తులు నానా తంటాలు పడాల్సి వస్తుంది.అయితే.. మంకీ ఫుడ్ కోర్టును అభివృద్ధి చేసి, భారీగా పండ్ల మొక్కలు పెంచితే తప్ప కొంత మేరకు భక్తులకు బాధలు తప్పేలా లేవు. లేదంటే.. భయం.. భయంగానే భక్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక్కడ కోతులు ఎక్కువగా ఉన్నాయని, చేతిలో ప్రసాదం పట్టుకుంటే ఎత్తుకొని వెళ్తున్నాయని భక్తులు అంటున్నారు. చాలా జాగ్రత్తగా తీసుకొని వెళ్తున్నామని చెబుతున్నారు. పిల్లలు భయపడుతున్నారని అంటున్నారు. కోతుల కోసం.. పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు నాటి, వాటికి ఆహారాన్ని అందించాలని భక్తులు కోరుతున్నారు.

## భారీగా తగ్గిన ఉల్లిపాయల ధరలు

హైదరాబాద్, ఏప్రిల్ 24, రాష్ట్రంలోని మధ్య తరగతి ప్రజలకు శుభవార్త. ప్రతిఒక్కరి ఇంట్లో నిత్యావసరాల వస్తువుల జాబితాలో ఉల్లిపాయలు కూడా ఉంటాయి. అయితే, ఇటీవల కాలంలో ఉల్లిపాయ ధరలు భారీగా పెరిగాయి. గత నెలలో హోల్ సేల్ మార్కెట్లో కిలో ఉల్లిగడ్డలు రూ. 40 నుంచి రూ.50 వరకు విక్రయాలు చేశారు. దీంతో పేద వర్గాల ప్రజలు తమ వంటల్లో ఉల్లిపాయను దూరం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, ప్రస్తుతం ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టాయి.కొత్త పంట మార్కెట్ కు వస్తుండటంతో ధరలు తగ్గుముఖం



పట్టాయి. ధరలు సగానికి తగ్గిపోయాయి. ప్రస్తుతం కిలో ఉల్లిగడ్డ ధర రూ. 15 నుంచి రూ.20 వరకు విక్రయాలు చేస్తున్నారు. ఈ నెలాఖరుకు ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ లోని మెయిన్ హోల్ సేల్ మార్కెట్లు అయిన ఉస్మాన్ గంజ్, మలక్ పేట, సికింద్రాబాద్ మోండా, బోయిన్ పల్లితోపాటు పలు రైతు బజార్లకు పెద్దెత్తున ఉల్లి వస్తుంది. దీంతో ధరలు పడిపోతున్నాయి.మహారాష్ట్ర, కర్నూల్ నుంచి ఉల్లి ఎక్కువగా దిగుమతి అవుతుంది. తెలంగాణలోని వికారాబాద్ జిల్లా పరిధిలోని తాండూరు, మెదక్ జిల్లాలోని నారాయణఖేడ్, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోని కొల్లాపూర్, అలంపూర్, నల్గొండ తదితర ప్రాంతాల్లో 40వేల ఎకరాల్లో ఉల్లి సాగవుతుంది. ప్రతీయేటా ఏప్రిల్, మే నెలల్లో పంట చేతికి వస్తుంది. దీంతో మార్కెట్లకు ఉల్లిగడ్డలు భారీగా వస్తున్నాయి. హైదరాబాద్ సిటీలోని మార్కెట్లకు రోజుకు 15వేల నుంచి 18వేల క్వింటాళ్లు ఉల్లిగడ్డలు వస్తున్నాయి. మరోవైపు ఉల్లిపై 20శాతం ఎక్స్ పోర్ట్ ట్యాక్స్ ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కారణంగానూ ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టాయి.

## కాళేశ్వరం..రెండో దశ విచారణ...

కరీంనగర్, ఏప్రిల్ 24, )ఆసియాలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రచారం చేశారు. అయితే నిర్మించిన మూడేళ్లకే ప్రాజెక్టులోని లక్ష్మీ బ్యారేజీ పిల్లర్లు కుంగాయి. అన్నారం బ్యారేజీ పిల్లర్ల వద్ద బుంగ పడింది. ఈ నేపథ్యంలో 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో విచారణకు ఆదేశించింది. విచారణకు కమిషన్‌ను నియమించింది.కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ రేపటి నుంచి రెండో దశ దర్యాప్తును చేపడుతోంది. మొదటి దశలో ప్రాథమిక విచారణ పూర్తి చేసిన కమిషన్, ఇప్పుడు మరింత లోతైన పరిశీలనకు సిద్ధమైంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగడంతో సంబంధిత అంశాలపై దష్టి కేంద్రీకరించిన ఈ విచారణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి నీటిపారుదల మంత్రి హరీశ్‌రావులకు నోటీసులు జారీ కానున్నాయి.ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తీసుకున్న నిర్ణయాలు, ఖర్చులు, ఒప్పందాలు, పనుల నాణ్యతను కమిషన్ సమగ్రంగా పరిశీలించనుంది. కోట్లాది రూపాయల బడ్జెట్‌తో నిర్మితమైన ఈ ప్రాజెక్టులో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో, కమిషన్ గడువు మరో రెండు నెలలు పొడిగించే అవకాశం ఉంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది.కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్), విజిలెన్స్ విభాగం నివేదికలు ప్రభుత్వానికి అందాయి. ఈ నివేదికలను అధ్యయనం చేసిన తర్వాత, ఇంజనీర్లు, అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. ఈ ప్రక్రియ అనంతరం కేసీఆర్, హరీశ్‌రావులను విచారణకు పిలిచే అవకాశం ఉంది.కాళేశ్వరం విచారణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారనుంది. ప్రజలలో నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు ఈ దర్యాప్తు కీలకమని ప్రభుత్వ వర్గాలు సూచిస్తున్నాయి. విచారణ ఫలితాల ఆధారంగా తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉంది.తాజాగా కాళేశ్వరం కమిషన్ విచారణతో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ సభకు బ్రేక్ పడే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. విచారణ నేపథ్యంలో కేసీఆర్, హరీశ్‌రావు కమిషన్ ఎదుట హాజరయ్యే అవకాశం ఉంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ పాతికేళ్ల సభకోసం విస్తృతంగా ఏర్పాటు చేస్తోంది. ఈ తరుణంలో విచారణ కమిషన్ రంగంలోకి దిగడం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. మరి కమిషన్ నిర్ణయాలు ఎలా ఉంటాయో చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ తదుపరి దశలో కీలక నిర్ణయాలు, బాధ్యుల గుర్తింపు రాష్ట్ర రాజకీయ, పరిపాలనా వాతావరణంపై గణనీయ ప్రభావం చూపనున్నాయి.

## ఆర్ట్స్ కాలేజీకు గుర్తింపు

హైదరాబాద్, ఏప్రిల్ 24, ఉస్మానియా విశ్వవిద్యాలయంకు సంబంధించి విశిష్టమైన చిహ్నంగా నిలిచిన ఆర్ట్స్ కళాశాల భవనం మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. దేశంలోని అత్యంత ప్రసిద్ధమైన ట్రేడ్‌మార్క్ భవనాల జాబితాలో ఈ చారిత్రాత్మక నిర్మాణం తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ముంబైలోని తాజ్ హోటల్ , స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనాల తర్వాత.. ఈ ఘనత సాధించిన మూడవ కట్టడంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల నిలవడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం.మేరకు ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాన్ని ఓయూ పూర్వ విద్యార్థి , ప్రముఖ ట్రేడ్‌మార్క్ న్యాయవాది సుభజిత్ సాహా.. ఓయూ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ గారికి అందజేశారు. సుభజిత్ సాహా ఈ ప్రతిష్ఠాత్మక ట్రేడ్‌మార్క్ కోసం గత సంవత్సరం దరఖాస్తు చేశారు. ఈ ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ ద్వారా ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రత్యేక అనుమతి లేకుండా ఆర్ట్స్ కళాశాల భవనం యొక్క చిత్రాన్ని ఎలాంటి వాణిజ్య ప్రకటనలలో గానీ, ఇతర వ్యాపార అవసరాలలో గానీ ఉపయోగించడానికి వీలు లేదు.ఆర్ట్స్ కళాశాల భవనం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ అన్నారు. ఇప్పటికే ఎంతో గుర్తింపు , ప్రాధాన్యం కలిగిన ఈ భవనానికి ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ లభించడం మరింత గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. ఇది ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులందరికీ గర్వకారణమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ భవనం కేవలంనిర్మాణం కాదని, తరతరాల విద్యార్థుల జ్ఞాపకాలతో ముడిపడిన ఒక చారిత్రక సంపద అని ఆయన అభివర్ణించారు. భవిష్యత్తులో ఈ భవనం ప్రత్యేకతను కాపాడుకోవడానికి ఈ ట్రేడ్‌మార్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మరోవైపు.. తెలంగాణ స్టార్టప్ వ్యవస్థకు ఊతమిచ్చే ı-హబ్‌కు ప్రతిష్ఠాత్మకమైన 'బెస్ట్ కాన్సీవ్డ్ కోహోర్ట్ 2025' అవార్డు లభించింది. ఢిల్లీలో జరిగిన స్టార్టప్ మహాకుంభ్ 2025లో సెమీకండక్టర్ ప్రోగ్రామ్‌కు హబ్ ఈ అవార్డును గెలుచుకుంది.

# ఏపీ బీజేపీ ఛీఫ్ కోసం పోటీ..

విజయవాడ , ఏప్రిల్ 24, ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్ష పదవికి భారీ స్థాయిలో పోటీ నెలకొంది. కూటమి అధికారంలో ఉంది. కేంద్ర ప్రభుత్వంలోనూ ఏపీ ఇంపార్టెన్స్ పెరిగింది. అమరావతి, పోలవరం నిర్మాణాలకు ప్రాధాన్యత దక్కుతోంది. ఈ కారణాలతో ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి గతంలో కంటే ప్రాముఖ్యమైందిగా మారిపోయింది. అందుకే ఈసారి ఎన్నడూ లేనంతగా ఆ పదవి కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. రాష్ట్రంలో ,కేంద్రంలో తమకున్న పలుకుబడి దృష్ట్యా ఎవరికీ వారు తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇప్పటికే రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలుగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరికే మరోసారి ఆ బాధ్యతలు అప్పగించే ఆలోచనలో బీజేపీ అధిష్ఠానం ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. కేంద్రంలో కీలక పదవికి ఆమెను తీసుకు వెళ్లాలని భావించినా 2024 ఎన్నికల సమయంలో కీలకంగా ఆమె వ్యవహరించడం ఎన్టీఆర్ కుమార్తె అనే సెంటిమెంట్ ప్రజల్లో ఉండడం టిడిపి నేతలు, జన సైనికులు కూడా ఆమెతో గౌరవంగా ఉండడం పార్టీకి కలిసి వస్తుందని కేంద్ర స్థాయి నేతలు భావిస్తున్నారు. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేని పనితీరు మరోసారి కలిసి వచ్చే ఛాన్స్ ఉంది. ఇటీవలే ఆమె కుటుంబంతో నారా కుటుంబం కూడా కలిసిపోయిన పరిస్థితులు బేరీజు వేసుకుని పురందేశ్వరికే మరికొంత కాలం పార్టీ బాధ్యతలు అప్పజెప్పాలని కేంద్ర బీజేపీలోని ఒక వర్గం భావిస్తోంది.ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న వ్యక్తుల్లో విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సత్యనారాయణ చౌదరి అలియాస్ సుజనాచౌదరి ఒకరు. 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమి తర్వాత తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీలో చేరిన ఆయన అప్పటి నుంచి పార్టీకి నమ్మకంగా పని చేస్తూ వస్తున్నారు. ఆర్థికంగా సామాజికంగా బలమైన వ్యక్తి కావడంతోపాటు కేంద్ర స్థాయిలో పలుకుబడి కూడా గట్టిగానే ఉంది. 2024 ఎన్నికల్లో చాలా కీలకంగా వ్యవహరించిన ఆయనకు టిడిపి హైకమాండ్‌తో కూడా దగ్గర పరిచయాలు ఉన్నాయి. అంతేకాకుండా ఇటీవల వైసీపీలో నుంచి బయటికి వచ్చిన ఒక కీలక నేత ఆ నిర్ణయం తీసుకునేలా చక్రం తిప్పింది సుజనా చౌదరే అని త్వరలోనే ఆ వ్యక్తి బిజెపిలో చేరతారని ఏపీ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఈ ప్రచారంలో వాస్తవం ఎంత ఉన్నా సుజనా చౌదరికి బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పజెప్పినట్లయితే పార్టీని బలోపేతం




చేసేలా కీలక వ్యక్తులను ప్రముఖులను పార్టీ వైపు ఆకర్షించేలా చేయగల సమర్థత సుజనా చౌదరికి ఉందని ఆయన వర్గం చెబుతూ వస్తోంది. సుజనా చౌదరి కూడా ఆ దిశగా తన ప్రయత్నాలు ముమ్మరం చేశారన్న సంకేతాలు అందుతున్నాయిబిజెపి ఈసారి రాయలసీమనేతకు రాష్ట్ర అధ్యక్ష పదవి కట్ట పెట్టాలంటే అది దక్కేది విష్ణువర్ధన్ రెడ్డికే. ఇప్పటికే ఆ దిశగా తన ప్రయత్నాలు తీవ్రతరం చేశారాయన. యువనేత కావడం ప్రత్యర్థులకు సీరియస్‌గా సమాధానం చెప్పడం పార్టీకి విధేయుడుగా ఉండడం ఇవన్నీ ఆయనకి కలిసి వచ్చే అంశాలు కాగా.. కాస్త దూకుడు స్వభావం చిక్కులు తెచ్చి పెడుతూ ఉంటుంది. కానీ ఎలాగైనా బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తన వంతు ప్రయత్నం ఆయన ముమ్మరంగా చేస్తున్నారు బీజేపీ కేంద్ర నాయకత్వం వద్ద అత్యంత పలుకుబడి గల వ్యక్తి. కేంద్ర విధానాలపైన రాష్ట్ర సమస్యలపైన లోతైన అవగాహన ఉన్న వ్యక్తి ఈయనే. 2024 ఎన్నికలకు ముందే ఏపీకి షిఫ్ట్ అయిన జీవీఎల్ నరసింహారావు కొంతకాలం పాటు వైజాగ్‌కు మాత్రమే పరిమితం అయిపోయారు. ఇప్పుడు మారిన పరిణామాల దృష్ట్యా రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు నిర్వహించాలని భావిస్తున్నారు. పైపెచ్చు మొదటి నుంచి బిజేపీతోనూ సంఘ్ పరివార్‌తోనూ లోతైన సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తిగా జివిఎల్ బిజెపి కేంద్ర నాయకత్వం దృష్టిలో గుడ్ లుక్స్‌లో ఉన్నారు. బిజెపి రాష్ట్రంలో కష్టకాలంలో ఉన్న సమయంలోనూ నిబద్ధతతో పనిచేసిన వ్యక్తిగా మాధవ్‌కు గుర్తింపు ఉంది. గతంలో విపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై మాట్లాడిన అనుభవం ఉంది. వివాదరహితుడు కావడంతోపాటు ఉత్తరాంధ్రకు చెందిన నాయకుడిగా ఉన్న పేరు అందరితో కలిసిపోయే మనస్తత్వం మాధవ్‌కు ప్లస్ పాయింట్స్. మంచివాడు సమర్థుడు అనే పేరు ఉన్నా మిగిలిన వారితో పోలిస్తే కేంద్ర నాయకత్వం దగ్గర రాష్ట్ర అధ్యక్షుడు పదవి కోసం ఆ స్థాయిలో లాబీయింగ్ చేయగలడా లేదా అనేది ఆధారపడి ఉంటుంది.ప్రధానంగా ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న వ్యక్తులు వీరే. వీళ్ళే కాకుండా క్షత్రియ సామాజిక వర్గం నుంచి విష్ణుకుమార్ రాజు లాంటివాళ్ళు లైన్‌లోనే ఉన్నా ఆ సామాజిక వర్గానికి కేంద్రమంత్రి పదవి ఇచ్చారు. కాబట్టి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తారా లేదా అనేది డౌటే. ఏదైనప్పటికీ గతంలో ఎన్నడూ లేనంతగా ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం తీవ్రమైన పోటీ అయితే నెలకొని ఉంది. పైన చెప్పిన పేర్లలో ఒకరిని కేంద్ర అధినాయకత్వం గుర్తిస్తుందా లేక మరొక అనూహ్యమైన పేరును తెరపైకి తెస్తుందా అనేది చూడాలి.

# పెరుగుతున్న బంగారం ధరతో...స్వర్ణకారుల అవస్థలు



రాజమండ్రి , ఏప్రిల్ 24, బంగారం ధర లక్ష రూపాయలు దాటేసింది. పది గ్రాముల పసిడి త్వరలో లక్షా పాతికకు వెళ్తుందని అంచనా. బంగారం ధర ఆకాశాన్నంటుండటంతో మధ్యతరగతి ప్రజలు బంగారు వైపు చూసేందుకు జంకుతున్నారు. ముఖ్యంగా బంగారు వస్తువులు చేయించుకోవడానికి గోల్డ్ స్మిత్ వర్కర్స్ దగ్గరికి రావడం మానేశారు. దీంతో ఉన్న వ్యాపారం పోయి గోల్డ్ స్మిత్ వర్కర్లు డీలాపడ్డారు. ప్రస్తుతం తమ పరిస్థితి దయనీయంగా ఉందంటున్నారు స్వర్ణకారులు.స్వర్ణకారులు సాధారణంగా బంగారం, వెండి తోపాటు ప్లాటినం వంటి లోహాలను ఉపయోగించి ఆభరణాలు, ఇతర అలంకరణ వస్తువులను డిజైన్ చేయడం, క్రాఫ్టింగ్ చేయడం, మరమ్మతు చేయడం, సవరించడం వంటి పనులను చేపడతారు. ఒక బంగారు వస్తువు తయారు చేయాలన్నా.. వస్తువు రీప్లేస్‌మెంట్ చేయాలన్న చాలా నిశిత దృష్టి అవసరం. అలాంటి స్వర్ణకారుడు ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మెయిన్ రోడ్ లో 700కి పైగా బంగారు షాపులు ఉన్నాయి. ఇందులో వందలాది మంది స్వర్ణకారులు పనులు చేసుకుంటున్నారు.తాజాగా పెరిగిన బంగారం ధరలతో బంగారం కొనుగోలు చేయలేక మధ్యతరగతి వారు కూడా కనీసం షాపులకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే మమ్మలను ఆదుకోవాలని కోరుతున్నారు. బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నందున ప్రజలు బంగారు ఆభరణాలు తయారు చేయడానికి తమ వద్దకు రాక పనులు లేక స్వర్ణకారులు షాపులు వెలవెలబోతున్నాయి. స్వర్ణకారుల షాపుల వద్ద పనులు లేక కొన్ని షాపులు మూసేస్తే మరికొన్ని షాపుల వద్ద ఖాళీగా పనిలేక నిరాశతో ఉన్నారు.బంగారు ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుంటే ప్రజలు మునుపటి కంటే తక్కువ బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారు. తత్ఫలితంగా, స్వర్ణకారులు ప్రతికూలంగా ప్రభావితమవుతున్నాయి అంటున్నారు. చాలా మంది చేతి వృత్తులవారి జీవితాలు ఇబ్బందుల్లో పడ్డాయని, ఎన్నో ఏళ్ల అనుభవం ఉన్న సీనియర్ స్వర్ణకారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల్లో స్వర్ణకారులకు లోన్లు రాక.. ఇటు పనులు లేక కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని వాపోతున్నారు. బంగారం ధర పెరుగుదలతోపాటు.. పెద్ద పెద్ద లగ్జరీష్ బంగారం షాపులు వచ్చేయడంతో పనులు బాగా తగ్గిపోయిని వాపోతున్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుని ఏదైనా భృతి ప్రకటించాలని కోరుతున్నారు రాజమండ్రి స్వర్ణకారులు.తూర్పుగోదావరి జిల్లాలో ఒక రాజమండ్రిలోనే వెయ్యి మందికి పైగా స్వర్ణకారులు ఈ సాంప్రదాయ వృత్తిపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. ఇక చుట్టుపక్కల స్వర్ణకారులైతే మరొక 3,000 నుంచి 4,000 మంది వరకు ఉంటారు. పూర్వపు ఉమ్మడి గోదావరి జిల్లాలో దాదాపు వేలాది మంది స్వర్ణకారులు పరిస్థితి ఇలాగే ఉందని అంటున్నారు. ఆభరణాల తయారీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రావడంతో ఈ వృత్తికి ప్రాధాన్యత తగ్గడం.. మరోవైపు బంగారు ఆభరణాలు రేటు అధికమవడం.. వెరసి సామాన్య స్వర్ణకారుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు.

# అలా అయితే ఎలా..తమ్ముళ్ల ఆవేదన

విజయవాడ, ఏప్రిల్ 24, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై పార్టీ నేతలతో పాటు క్యాడర్ కూడా ఒకింత అసహనంతో ఉన్నారు. కూటమి ద్వారా అధికారంలోకి వచ్చినప్పటికీ రాజ్యసభ స్థానాల విషయంలో తలవొగ్గి ఉండటం ఎందుకన్న ప్రశ్న తలెత్తుతుంది. రాజ్యసభకు టీడీపీలో తక్కువ స్థానాలు ఉన్నప్పటికీ ఖాళీ అయ్యే ప్రతి స్థానం కమలం ఖాతాలో పడిపోతే ఇక మనకు వచ్చేది ఎప్పుడంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ క్యాడర్ ఇదే రకమైన ప్రశ్నలు వేస్తున్నారు. గత ఎన్నికల్లో కూటమి ఏర్పాటయినందున అనేక మంది తమ స్థానాలను త్యాగం చేశారు. అదేసమయంలో చాలా మంది సీనియర్లను పోటీకి దూరంగా పెట్టారు. అయితే వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పడంతో ఎక్కువ మంది రాజ్యసభ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. టీడీపీలో చాలా మంది సీనియర్ నేతలు గత ఎన్నికల్లో టిక్కెట్లు దక్కకపోయినా కూటమి విజయం కోసం పనిచేశారు. తమకు సుదీర్ఘకాలంగా ఉన్న పరిచయాలను కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ప్రయత్నించారు. అంతే కాదు.. నియోజకవర్గంలో తమ పట్టు కోల్పోతామని తెలిసినా పార్టీ కోసం వారు కష్టపడి పనిచేశారు. అనేక మంది కొత్త వారికి, యువకులకు అవకాశం ఇవ్వడంతో సీనియర్ నేతలకు టిక్కెట్లు దొరక్కుండా పోయాయి. అయినా అసంతృప్తి లోపల ఉన్నా ఎక్కడా బయటపడకుండా క్యాడర్ కు సర్దిచెప్పి ఎన్నికల్లో విజయం కోసం పాటుపడ్డారు. టీడీపీ అధికారంలోకి వస్తే తమకు నామినేటెడ్ పదవులు వస్తాయని వారు నమ్మకం పెట్టుకున్నారు. అందుకే గత ఎన్నికల్లో కష్టపడి పనిచేశారు. గతంలో వైసీపీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేసినా అందులో రెండింటిలో మాత్రమే టీడీపీ నిలబెట్టింది. రెండింటిలోనూ ఒకటి రాజీనామా చేసి వచ్చిన బీద రవిచంద్ర యాదవ్ కు తిరిగి పదవి ఇచ్చింది. అలాగే మరో రాజ్యసభ పదవి యువకుడైన సానా సతీష్ కు ఇచ్చారు. దీంతో నాడు కూడా సీనియర్ నేతలు పెట్టుకున్న ఆశలు అడియాసలు అయ్యాయి. పార్టీ అధికారంలో లేనప్పుడు తాము కష్టించి పనిచేసినా తమ కష్టాన్ని పార్టీ నాయకత్వం గుర్తించలేదన్న అసహనం కొందరు వ్యక్తంచేశారు. పెద్దల సభలో పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన సమయంలో ఇలా ఒత్తిడులకు తలొగ్గి బీజేపీకి అన్నిస్థానాలను కట్టబెట్టడమేంటన్న ప్రశ్న తలెత్తుతుంది. కేవలం అమారావతి, పోలవరం నిర్మాణం కోసం పదవులను పణంగా పెట్టడం ఎంత వరకూ సబబని కొందరు సూటిగానే ప్రశ్నిస్తున్నారు. బీజేపీకి ఏపీలో ఉన్న బలం తక్కువేనని తెలిసినా అది అడిగిన వెంటనే ఒప్పుకుని సొంత పార్టీ నేతలను రాజకీయంగా దూరం పెట్టేందుకు పార్టీ అగ్రనాయకత్వం చేస్తున్న పనిని పలువురు తప్పుపడుతున్నారు. ఏపీనుంచి కాకుండా తమిళనాడుకు చెందినవారికి రాజ్యసభ పదవి ఇస్తే ఏ రకమైన సంకేతాలు వెళతాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మన అవసరం వాళ్లకు ఉందని, దానిని ఆలోచించి పదవుల విషయంలో త్యాగరాజులు కావద్దన్నసూచనలు వెలువడుతున్నాయి.

# ఒంగోలులో బైక్ ట్రాక్టర్

ఒంగోలు, ఏప్రిల్ 24,మనిషి తలుచుకుంటే సాధ్యం కానిది ఏది లేదంటారు. మానవ మెదడే అతి పెద్ద అద్భుతం.. మరి దానికి కాస్త పదును పెడితే.. అది సృష్టించే విజయాలు ఎన్నో. చరిత్ర సృష్టించాలంటే.. పెద్ద పెద్ద కాలేజీల్లో.. గొప్ప గొప్ప చదువులు చదవాల్సిన అవసరం లేదు. కాస్త బుర్రకు పదును పెడితే.. ఎన్నో అద్భుతాలు చేయవచ్చు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే బైక్ మెకానిక్ కూడా ఇలానే ఆలోచించి.. అద్భుతం చేశాడు. చిన్న ఆలోచనతో లక్షల రూపాయల ఖర్చు చేయాల్సిన అవసరాన్ని అధిగమించాడు. ఒకప్పుడు వ్యవసాయం చేయాలంటే ఎడ్లు కచ్చితంగా ఉండాల్సిందే. ఇప్పుడైతే ట్రాక్టర్ తప్పనిసరి అయ్యింది. మరి చిన్న, సన్నకారు రైతులు లక్షల రూపాయలు ఖర్చు చేసి ట్రాక్టర్ కొనాలంటే కష్టం. ఆ సమస్యను సదరు రైతు మెకానిక్ పరిష్కరించాడు.ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలం, ఎడ్లూరిపాడుకు చెందిన హజ్రత్ వలి అనే బైక్ మెకానిక్ కాస్త వినూత్నంగా ఆలోచించి.. ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్‌గా పనిచేసేలా మార్చి.. రైతులకు మేలు చేశాడు. వలి కనిపెట్టిన ఈ పరికరం ద్వారా.. రైతులు వ్యవసాయ పనులు చక్కబెట్టుకోవచ్చు. దీని తయారికి గాను వలికి అవసరమైన మొత్తం కేవలం 20 వేల రూపాయలు మాత్రమే.బైక్‌ను ట్రాక్టర్‌గా మార్చాలని భావించిన వలి.. ముందుగా తన ద్విచక్ర వాహనం టైర్లను తొలగించి.. వాటి స్థానంలో బురదలో దిగబడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా తయారుచేసిన బలమైన బటన్ చక్రాలను అమర్చాడు.

# ఏప్రిల్ 28న విశాఖ మేయర్ ఎన్నిక

విశాఖపట్టణం, ఏప్రిల్ 24, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. అధికారం కోల్పోయిన తర్వాత పలువురు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు వైసీపీని వీడుతున్న సంగతి తెలిసిందే. వైసీపీ నుంచి కూటమి పార్టీల్లోకి జంప్ అవుతూ ఉండటంతో ఇప్పటికే పలు కార్పొరేషన్లను, మున్సిపాలిటీలను వైసీపీ కోల్పోయింది. తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీకి షాక్ తగిలింది. సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీ వైసీపీ చేజారింది. కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజీమున్నిసాపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో కదిరి మున్సిపాలిటీని కూడా వైసీపీ కోల్పోయింది. కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి 25మంది కౌన్సిలర్లు హాజరు కాగా.. ఛైర్ పర్సన్‌తో పాటు వైసీపీ 11మంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. కోరం ఉండటం... హాజరైన మొత్తం 25మంది అవిశ్వాసానికి మద్దతివ్వడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో కదిరి మున్సిపల్ ఆఫీసు వద్ద పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు.మరోవైపు కదిరి మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం నెగ్గటంతో టీడీపీ శ్రేణులు టపాసులు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్.. ప్రజాస్వామ్యయుతంగానే అవిశ్వాసం జరిగిందన్నారు. కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్ నజీమున్నిసా అవినీతికి పాల్పడ్డారని.. కదిరిలో అభివృద్ధి లేదని ఆరోపించారు. అందుకే వైసీపీ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారన్న కందికుంట వెంకటప్రసాద్.. కదిరి అభివృద్ధి కోసమే అవిశ్వాసం పెట్టినట్లు తెలిపారు. త్వరలో అందరికీ ఆమోదకరంగా ఉండేలా మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటామని వెల్లడించారు.మరోవైపు విశాఖపట్నం మేయర్ పీఠం వైసీపీ చేజారిన సంగతి తెలిసిందే. విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం ఇటీవల నెగ్గింది. దీంతో హరి వెంకట కుమారిని మేయర్ పదవి నుంచి తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఈ ఆదేశాలు అమలులోకి వస్తాయని అందులో పేర్కొంది. విశాఖ మేయర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి 2/3 వంతు సభ్యులు అనుకూలంగా ఓటు వేయటంతో తీర్మానం నెగ్గింది. 110 మంది సభ్యుల్లో 74 మంది తీర్మానానికి మద్దతుగా ఓటేశారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గగా.. విశాఖ మేయర్ పదవి నుంచి హరి వెంకట కుమారిని తొలగిస్తూ ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. మరోవైపు విశాఖ మేయర్ పదవికి ఏప్రిల్ 28న ఎన్నిక నిర్వహించనున్నారు.

# నాటకాల రాయుడికి చెక్...

శ్రీకాకుళం, ఏప్రిల్ 24, వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను ఆ పార్టీ నాయకత్వం సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ నాయకత్వం దువ్వాడ శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తున్నట్లు వైసీపీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కేంద్ర కార్యాలయం నుంచి ఈ ఉత్తర్వులు రావడంతో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని అర్థమవుతుంది. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడినట్లు దువ్వాడపై వరసగా ఫిర్యాదులు రావడంతోనే శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసినట్లు ప్రకటనలో తెలిపింది. అయితే ఇది ఒక నాటకంగా ప్రత్యర్థి పార్టీలు చెబుతున్నాయి. ఎప్పుడో తీసుకోవాల్సిన నిర్ణయం ఇప్పుడు తీసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా ఎమ్మెల్సీ పదవి నుంచి కూడా దువ్వాడను తప్పిస్తేనే జనం నమ్ముతారంటున్నారు.. గతంలోనూ ఎమ్మెల్సీ అనంతబాబు విషయంలోనూ ఇదే జరిగిందన్న విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య ఘటనలో నాడు అనంతబాబు జైలుకు వెళ్లారు. నిందితుడిగా చేర్చిన పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దళిత వ్యక్తిని చంపడమే కాకుండా తన కారులోనే పార్శిల్ చేసి ఇంటికి తీసుకు వచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించిన వైనం అప్పట్లోనే సంచలనం కలిగించింది. అయితే అనంతబాబుపై పార్టీ పరంగా చర్యలు తీసుకున్న వైసీపీ అధినాయకత్వం ఎమ్మెల్సీ పదవి నుంచి మాత్రం వేటు వేయలేకపోయింది. అధికారంలో ఉన్నప్పుడు కూడా



ఆ పనిచేయకపోవడంతో ఆ ఘటన పార్టీ ఓటమికి ఒక కారణంగా మారిందనే చెప్పాలి.ఇక దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం కొత్తగా జరగట్లేదు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న తంతు ఇది. దాదాపు ఏడాది కాలం నుంచి ఈ డ్రామా నడుస్తుంది.దువ్వాడ శ్రీనివాస్ భార్య వాణి, ఇద్దరు కుమార్తెలు ఆయన ఇంటివద్ద ఆందోళనకు దిగారు. .దువ్వాడ శ్రీనివాస్ తో వాణి వివాహమయింది. వారికి ఇద్దరు కుమార్తెలున్నారు. అయితే గత కొంత కాలం నుంచి ఇద్దరూ విడిపోయి ఉంటున్నారు. దువ్వాడ శ్రీనివాస్ గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అంతకు ముందు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేశారు. ఓటమి పాలు కావడంతో ఆయనకు వైఎస్ జగన్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. తర్వాత 2024 ఎన్నికల్లో టెక్కలి సీటును కూడా దువ్వాడ శ్రీనివాస్ కే జగన్ కేటాయించారు. దీంతో పాటు మాధురి అనే మహిళతో బయట చక్కర్లు కొడుతున్నారు. అయినా సరే ఇప్పటి వరకూ పార్టీ చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత దువ్వాడ శ్రీనివాస్ ఫ్యామిలీలో రచ్చ మొదలయింది. ఇది టెక్కలిలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రచ్చ అయింది. పార్టీకి కూడా తలనొప్పిగా మారింది. ఒక ఎమ్మెల్సీగా ఉండి భార్యకు విడాకులు ఇవ్వకుండా దువ్వాడ శ్రీనివాస్ మరో మహిళతో సహజీవనం చేస్తున్నారని ఆయన భార్య వాణి ఆరోపిస్తున్నారు. ఆమె ట్రాప్ లో పడి తమను పూర్తిగా వదిలేశారంటున్నారు. గత కొంతకాలంగా దువ్వాడ శ్రీనివాస్, మాధురి కలసి టూర్లు చేస్తున్నారు. అయినా పార్టీ పట్టించుకోలేదు. తిరుమలలోనూ ఫొటో షూట్ వివాదంగా మారింది. అయినా చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు తాజాగా ఆయనపై సస్పెన్షన్ వేట వేయడం డ్రామాగానే చూడాల్సివస్తుందని, పార్టీకి ఉత్తరాంధ్రలో జరుగుతున్న డ్యామేజీని కాపాడుకోవడానికే ఇప్పుడు సస్పెన్షన్ వేటు వేశారంటూ కామెంట్స్ సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. అందులో నిజం కూడా ఉంది కదా?

# ఏపీలో మండుతున్న సూరీడు



కర్నూలు, ఏప్రిల్ 24, ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు దంచికొడుతున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వాతావరణం నిప్పుల కుంపటిని తలపిస్తోంది. ఈ సీజన్‌లో ఎన్నడూ లేని స్థాయిలో నంద్యాల జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోదైంది. గురువారం నంద్యాల జిల్లా గోనవరంలో 44 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అత్యధికమని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.వైఎస్సార్ జిల్లాలో 28, నంద్యాల 22, ప్రకాశం జిల్లాలో 17, పల్నాడు 14, కర్నూలు జిల్లాలోని పదిచోట్ల 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 135 ప్రాంతాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. గురువారం ఆంధ్రప్రదేశ్‌లోని 30 మండలాల్లో తీవ్రవడగాలులు, 29 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉండటం, ఎండవేడిమి నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచించారు.ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలకు పైగా నమోదవుతున్న నేపథ్యంలో వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ పనుల కోసం బయట తిరిగే వారు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు, తీవ్ర వడగాలుల నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. నిమ్మరసం, పండ్లరసాలు, మజ్జిగ, కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ వంటివి తీసుకోవాలని చెప్తున్నారు. వేసవి సీజన్‌లో దొరికే పుచ్చకాయ, కర్బూజా వంటి పండ్లతో పాటుగా కీరదోస, బత్తాయి, ద్రాక్ష, పైనాపిల్ ఎక్కువగా తీసుకోవాలని చెప్తున్నారు. వీటిలో నీటిశాతం అధికంగా ఉంటుందని.. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా కాపాడతాయని వివరిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లడం మంచిది కాదని.. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు. వడదెబ్బ ఎవరికి తగులుతుందంటే..ఎండాకాలంలో వడదెబ్బ ఫలానా


# సబ్జా గింజలతో ఫుల్ ఆరోగ్యం.. ఒబేసిటీతో పాటు ఈ సమస్యలకు చెక్!



మనకు ఆరోగ్య ప్రయోజనాలను ఇచ్చే వాటిలో సబ్జా గింజలు ఒకటి. ఇక ఈ వేసవిలో సబ్జా గింజలు చేసే మేలు అంతా ఇంతా కాదు. వేసవి తాపానికి తల్లడిల్లుతున్న ప్రతిఒక్కరికి సబ్జా గింజలతో బోలెడన్ని ప్రయోజనాలు కలుగుతాయి. అధిక వేడితో ఇబ్బంది పడేవారు రోజుకు మూడు సార్లు నానబెట్టిన సబ్జా గింజల నీళ్ళు తాగడం వలన వేడి నుండి మీ శరీరం చల్లబడి మంచి ఉపశమనం పొందుతారు. అధిక బరువును తగ్గించడానికి సబ్జా గింజలు అధిక బరువుతో సతమతం అయ్యేవారు అనేక అనారోగ్య సమస్యలకు లోనవుతుంటారు. వారు సబ్జా గింజల నీళ్లను తాగడం వలన మంచి ప్రయోజనం ఉంటుంది. కేలరీలు తక్కువగా కలిగిన సబ్జా గింజలలో ,ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది ఆకలిని తగ్గిస్తుంది, ఒంట్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ని తగ్గిస్తుంది. అధిక బరువు సమస్య సబ్జా గింజలను తీసుకుంటే పరిష్కారం అవుతుంది. గుండె సంబంధిత వ్యాధులను నయం చేస్తుంది గుండె సంబంధిత వ్యాధులున్న వారికి ఈ సబ్జా గింజలను నానబెట్టి తాగడం వలన గుండె జబ్బుల నుండి విముక్తి పొందుతారు. ఎందుకంటే సబ్జా గింజలలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి ఇవి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి.బీపీ తగ్గిస్తాయి. రక్త ప్రసరణకు దోహదపడతాయి. ఆర్థరైటిస్ సమస్యలు, శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. చర్మ సంబంధిత వ్యాధులకు సబ్జా గింజలు చర్మం పొడిబారకుండా మృదువుగా ఉండేందుకు సబ్జా గింజలు తోడ్పాడుతాయి , చర్మం పై నల్ల మచ్చలు ,మొటిమలు,గజ్జి , తామర వంటి చర్మ సంబంధిత వ్యాధులున్న వారికి సబ్జా గింజల నీళ్ళు తాగడం వలన త్వరితగతిన మార్పు వస్తుంది అని ఆయుర్వేద నిపుణులు చెప్తున్నారు. అరికాళ్ళు పగుళ్ళు ,లేదా అరికాళ్ళలో మంటలు కలిగే వారికి కూడా పగుళ్లను ,మంటలను నియంత్రించడంలో సబ్జా గింజలు పనిచేస్తాయి. సబ్జా గింజలను ఈ పద్ధతులో తగిన మోతాదులో తీసుకోండి శరీరంలో సమస్యలు ఉన్నాయి అని ఎలా బడితే అలా సబ్జా గింజలను ఉపయోగించటం మంచిది కాదు.సబ్జా గింజలను తీసుకోవాలనుకుంటే మినిమం ఒక ఎనిమిది గంటలకు ముందుగా సబ్జా గింజలను నీళ్లలో నానబెట్టి బాగా నాని ఉబ్బిన సబ్జా గింజలను ఒక గ్లాసు నీళ్లలో గాని లేదా చల్లారిన పాలల్లో గాని లేదా నిమ్మకాయ రసంతో కానీ కలిపి తాగితే మంచి ఫలితాలు ఉంటాయి.

# దేవునికి ఇష్టమైన ఈ పండు తింటే.. శరీరంలో సర్వ రోగాలు మాయం!

వేసవి కాలం వచ్చిందంటే చాలు, మార్కెట్లో రకరకాల పండ్లు దర్శనమిస్తాయి. మామిడి, పుచ్చకాయ, ద్రాక్ష, కర్బూజ.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో! వీటిలో కొన్ని మనకు బాగా తెలిసినవి, కొన్ని అంతగా తెలియనివి. అలాంటి వాటిలో ఒకటి వెలగపండు. దేవాలయాల్లో దేవుళ్లకు ఈ పండును నైవేద్యంగా సమర్పిస్తారు. ముఖ్యంగా వినాయకచవితి వచ్చిందంటే చాలు.. గణనాథుడికి సమర్పిస్తాం. విఘ్నేశ్వరుడికి ఇది ఎంతో ఇష్టమైన పండు. అలాగే, ఆయుర్వేదం ప్రకారం, ఈ పండులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. చూడటానికి బూడిద రంగులో గట్టిగా ఉండే ఈ పండు లోపల గుజ్జు మాత్రం తియ్యగా, పుల్లగా, వగరుగా కలిసిన రుచిని కలిగి ఉంటుంది. కొందరికి ఈ రుచి బాగా నచ్చుతుంది, కొందరికి అంతగా నచ్చకపోవచ్చు. కానీ రుచి ఎలా ఉన్నా, వెలగపండు ఆరోగ్యానికి మాత్రం ఎంతో మేలు చేస్తుంది. ఈ పండులో దాగున్న ప్రయోజనాలు తెలిస్తే, మీరు కూడా తప్పకుండా దీన్ని మీ ఆహారంలో చేర్చుకుంటారు. వెలగపండు – పోషకాల నిధి: వెలగపండు కేవలం రుచికరమైన పండు మాత్రమే కాదు, పోషకాల గని కూడా. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, విటమిన్ బి కాంప్లెక్స్, పొటాషియం, కాల్షియం, ఫైబర్ వంటి పోషకాలు ఇందులో సమృద్ధిగా లభిస్తాయి. ఈ పోషకాలన్నీ మన శరీరం ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో అవసరం. జీర్ణక్రియకు దివ్యౌషధం: వెలగపండు జీర్ణక్రియకు చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది, తద్వారా జీర్ణ సంబంధిత సమస్యలు దూరమవుతాయి. విరేచనాలు, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలతో బాధపడేవారికి వెలగపండు మంచి ఉపశమనాన్ని ఇస్తుంది. వెలగపండును తరచూ తీసుకోవడం వల్ల మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. శక్తిని పెంచే వెలగపండు: వెలగపండు తక్షణ శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఇందులో సహజ చక్కెరలు ఉంటాయి, ఇవి శరీరానికి త్వరగా శక్తిని అందిస్తాయి. నీరసంగా, అలసటగా అనిపించినప్పుడు వెలగపండు తినడం వల్ల వెంటనే శక్తి లభిస్తుంది. వ్యాయామం చేసే ముందు లేదా తర్వాత వెలగపండు తినడం వల్ల అలసటను తగ్గించుకోవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: వెలగపండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది శరీరంలోని తెల్ల రక్త కణాలను ఉత్తేజపరుస్తుంది, తద్వారా ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి వెలగపండు సహకరిస్తుంది. ం చర్మం– జుట్టు ఆరోగ్యానికి: వెలగపండు చర్మం , జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, తద్వారా చర్మం యవ్వనంగా, కాంతివంతంగా ఉంటుంది. మొటిమలు, మచ్చలు, ముడతలు వంటి చర్మ సమస్యలను తగ్గించడంలో వెలగపండు సహాయపడుతుంది. అలాగే, వెలగపండు జుట్టును బలంగా, ఆరోగ్యంగా ఉంచడానికి కూడా తోడ్పడుతుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణ: వెలగపండు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడే కొన్ని సమ్మేళనాలను కలిగి ఉంటుంది. మధుమేహంతో బాధపడుతున్నవారు వెలగపండును తీసుకోవడం వల్ల కొంతవరకు ప్రయోజనం పొందవచ్చు. అయితే, మధుమేహ రోగులు వెలగపండును తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.



: వెలగపండు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడానికి, కాలేయ పనితీరును మెరుగుపరచడానికి సహాయపడే కొన్ని సమ్మేళనాలను కలిగి ఉంటుంది. కాలేయ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు వెలగపండును తీసుకోవడం వల్ల కొంతవరకు ఉపశమనం పొందవచ్చు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: వెలగపండు రక్తపోటును తగ్గించడంలో , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది, తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీనిలోని యాంటీ క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. వెలగపండులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీనిలోని పొటాషియం, కాల్షియం, ఇనుము వంటి ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరంలోని వివిధ విధులకు అవసరమైన పోషకాలను అందిస్తాయి.? వెలగపండును ఎలా తీసుకోవాలి? వెలగపండును అనేక విధాలుగా తీసుకోవచ్చు. ఈ పండును పగలగొట్టి గుజ్జును నేరుగా తినవచ్చు. దీని రుచి కొంచెం పుల్లగా, తియ్యగా ఉంటుంది . అంతే కాకుండా ఈ పండు గుజ్జును నీటిలో కలిపి జ్యూస్ లాగా తయారుచేసుకొని తాగవచ్చు. ఇది వేసవిలో శరీరాన్ని చల్లబరుస్తుంది. వెలగపండుతో పచ్చడి కూడా చేసుకోవచ్చు. ఇది అన్నం, చపాతీ, ఇడ్లీ వంటి వాటితో చాలా రుచిగా ఉంటుంది . ఈ పండు గుజ్జును పెరుగులో కలిపి రైతా తయారుచేసుకోవచ్చు. ఇది వేసవిలో చల్లగా, రుచిగా ఉంటుంది. వెలగపండు రుచి కొంచెం విభిన్నంగా ఉండవచ్చు, కానీ దాని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం అమోఘం. ఈ వేసవిలో వెలగపండును తప్పకుండా మీ ఆహారంలో చేర్చుకోండి , దాని ఆరోగ్య ప్రయోజనాలను పొందండి.

# చింతపండును నెల రోజులు పక్కన పెడితే .. శరీరంలో కలిగే అద్భుత మార్పులు ఇవే!




మన తెలుగు వంటకాలలో చింతపండుది ఓ ప్రత్యేక స్థానం. పులుసు, పచ్చడి, పులిహోర, సాంబార్... ఇలా చెప్పుకుంటూ పోతే చింతపండు లేని వంటగదిని ఊహించుకోవడం కష్టమే. ఆ పుల్లపుల్లని రుచి మన నాలుకకు ఎంతగానో నచ్చుతుంది. మరి అలాంటి చింతపండును ఒక్క నెల రోజులు పూర్తిగా పక్కన పెడితే మన శరీరంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయి? ఇది మంచిదా, కాదా? తెలుసుకోవాలనే ఆసక్తి మీకు కూడా ఉందా? అయితే చదివేయండి. చింతపండును నెల రోజుల పాటు తినడం మానేయడం వల్ల కొన్ని సానుకూల, మరికొన్ని గమనించదగ్గ మార్పులు శరీరంలో కనిపించే అవకాశం ఉంది. అవేంటో చూద్దాం: ” జీర్ణవ్యవస్థలో మార్పులు: ఎసిడిటీ తగ్గుదల: చాలా మందికి చింతపండు ఎక్కువగా తింటే కడుపులో మంట, గ్యాస్, తేన్పులు వంటి సమస్యలు వస్తుంటాయి. ఇందులో ఉండే ఆమ్ల గుణాలే దీనికి కారణం. ఒక నెలపాటు చింతపండును పూర్తిగా మానేయడం వల్ల, ముఖ్యంగా ఎసిడిటీ సమస్యతో బాధపడేవారికి, ఈ సమస్యల నుంచి గణనీయమైన ఉపశమనం లభించవచ్చు. కడుపు ఉబ్బరం కూడా తగ్గే అవకాశం ఉంది. మలబద్ధకంపై ప్రభావం: చింతపండులో ఉండే సహజ గుణాలు కొంతవరకు మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడతాయి. దీన్ని పూర్తిగా మానేయడం వల్ల కొందరిలో జీర్ణక్రియ వేగం కొద్దిగా తగ్గి, మలబద్ధకం సమస్య తలెత్తే అవకాశం లేకపోలేదు. అయితే, ఇది వ్యక్తిగత జీర్ణశక్తిపై ఆధారపడి ఉంటుంది. పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే ఇతర ఆహారాలను తీసుకోవడం ద్వారా దీన్ని అధిగమించవచ్చు. 5 5 00:00 / 01:59 రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రభావం: చింతపండును తరచుగా బెల్లం లేదా చక్కెరతో కలిపి వంటకాల్లో వాడతాం (ఉదా: పానకం, కొన్ని పచ్చళ్ళు). ఇలా చక్కెరతో కలిపి తీసుకున్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. చింతపండుతో పాటు ఈ చక్కెరలను కూడా మానేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలపై కొంత సానుకూల ప్రభావం చూపవచ్చు, ముఖ్యంగా మధుమేహం నియంత్రణలో ఉన్నవారికి ఇది మేలు చేయవచ్చు. అయితే, కేవలం చింతపండు మానేయడం వల్ల మాత్రమే భారీ మార్పులు వస్తాయని చెప్పలేం. దంత ఆరోగ్యం మెరుగుపడే అవకాశం: చింతపండులోని ఆమ్ల గుణం (టార్టారిక్ యాసిడ్) దంతాలపై ఉండే ఎనామిల్‌ను కొద్దిగా దెబ్బతీసే అవకాశం ఉంది. తరచుగా, ఎక్కువగా చింతపండు తినేవారిలో దంతాల సున్నితత్వం పెరగవచ్చు. నెల రోజుల పాటు దీన్ని మానేయడం వల్ల దంతాలపై ఈ ఆమ్ల దాడి తగ్గి, దంత ఆరోగ్యం కొంత మెరుగుపడే ఆస్కారం ఉంది. రుచిలో మార్పు: ప్రతిరోజూ చింతపండు రుచికి అలవాటు పడిన నాలుక, దాన్ని మానేయగానే ఆ పుల్లని రుచిని కోరుకోవచ్చు. ఇతర పుల్లని పదార్థాల వైపు మనసు మళ్లే అవకాశం ఉంది. కొంతకాలం తర్వాత, రుచి మొగ్గలు ఈ మార్పుకు అలవాటు పడవచ్చు. శరీరంలో నీటి శాతం: చింతపండులో పొటాషియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటంలో సహాయపడతాయి. అయితే, సాధారణంగా మనం తీసుకునే చింతపండు పరిమాణం తక్కువే కాబట్టి, దీన్ని మానేయడం వల్ల శరీరంలోని నీటి శాతంలో పెద్దగా తేడాలు రాకపోవచ్చు. అయితే ఈ మార్పులన్నీ అందరిలోనూ ఒకేలా ఉండవని గుర్తుంచుకోవాలి. మీ జీవనశైలి, ఇతర ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఫలితాలు మారవచ్చు. చింతపండు పూర్తిగా అనారోగ్యకరమైనది కాదు. మితంగా తీసుకుంటే దానిలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి. నెల రోజుల పాటు చింతపండు మానేయాలనుకుంటే, మీ ఆహారంలో ఇతర పోషకభరితమైన పదార్థాలు ఉండేలా చూసుకోవడం ముఖ్యం. ఏదైనా ఆహార మార్పులు చేసే ముందు, ముఖ్యంగా మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం అత్యంత శ్రేయస్కరం. ఒక నెల చింతపండు మానేయడం వల్ల కలిగే ప్రభావాలు వ్యక్తిని బట్టి మారుతూ ఉంటాయి. ముఖ్యంగా ఎసిడిటీ సమస్యలు ఉన్నవారికి ఇది కొంత ఉపశమనాన్ని ఇవ్వొచ్చు. అయితే, చింతపండు మన సంప్రదాయ ఆహారంలో ఒక భాగం. దాన్ని పూర్తిగా దూరం పెట్టాలా వద్దా అనేది వ్యక్తిగత నిర్ణయం మరియు ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. మీ శరీరం ఎలా స్పందిస్తుందో గమనించడం ఒక ఆసక్తికరమైన ప్రయోగం కావచ్చు, కానీ సమతుల్య ఆహారం, మితమైన వినియోగం ఎల్లప్పుడూ ఆరోగ్యానికి కీలకం అని మర్చిపోకూడదు.

# ఆల్కహాల్‌లో కూల్ డ్రింక్ కలిపి తాగితే గుండె ఆరోగ్యానికి హానికరమా?


పార్టీలైనా, స్నేహితులతో సరదాగా గడిపే సమయమైనా చాలామందికి ఆల్కహాల్ తో పాటు కూల్ డ్రింక్ లేదా సోడా కలుపుకుని తాగడం ఒక అలవాటు. ముఖ్యంగా మద్యం ఘాటైన రుచిని ఇష్టపడని వారు, కొత్తగా తాగడం మొదలుపెట్టిన వారు ఇలా చేస్తుంటారు. కూల్ డ్రింక్ తీపిదనం, రకరకాల ఫ్లేవర్లు మద్యం రుచిని తెలియకుండా చేస్తాయి, తాగడాన్ని సులభతరం చేస్తాయి. కానీ, ఈ కాంబినేషన్ మీ ఆరోగ్యానికి ఎంత హానికరం అనేది ఎప్పుడైనా ఆలోచించారా? కేవలం రుచి కోసం చేసే ఈ పని, తెలియకుండానే అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకు హానికరం? మద్యం మోతాదు తెలియకపోవడం: ఆల్కహాల్‌లో కూల్ డ్రింక్ కలపడం వల్ల అనేక రకాలుగా ఆరోగ్యానికి నష్టం వాటిల్లుతుంది.వాటిల్లోని తీపి, కార్బొనేషన్ (గ్యాస్), ఫ్లేవర్ల వల్ల ఆల్కహాల్ యొక్క అసలైన రుచిని, ఘాటును మార్చేస్తాయి. దీనివల్ల మీరు ఎంత మోతాదులో మద్యం సేవిస్తున్నారో సరిగ్గా అంచనా వేయలేరు. ఫలితంగా, తెలియకుండానే ఎక్కువ మద్యం తాగేస్తారు. ఇది త్వరగా మత్తు ఎక్కువ అవ్వడానికి, కొన్నిసార్లు ఆల్కహాల్ పాయిజనింగ్ కు దారితీసే ప్రమాదం ఉంది. వేగంగా రక్తంలో కలవడం: చాలా కూల్ డ్రింక్స్ లో కార్బొనేషన్ (గ్యాస్ బుడగలు) ఉంటుంది. ఈ కార్బొనేషన్, కడుపు నుండి ఆల్కహాల్‌ను చిన్న ప్రేగులలోకి వేగంగా పంపిస్తుంది. చిన్న ప్రేగులలో ఆల్కహాల్ శోషణ చాలా వేగంగా జరుగుతుంది. దీనివల్ల ఆల్కహాల్ చాలా త్వరగా రక్తంలో కలిసి, మీరు అనుకున్నదానికంటే వేగంగా, తీవ్రంగా మత్తులోకి జారుకుంటారు. ఇది ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీయవచ్చు. అధిక చక్కెర మోతాదు: సాధారణ కూల్ డ్రింక్స్‌లో చక్కెర శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. ఆల్కహాల్‌లో ఇప్పటికే కేలరీలు ఉంటాయి. దీనికి తోడు కూల్ డ్రింక్‌లోని అధిక చక్కెర కలవడం వల్ల శరీరంలోకి అనవసరమైన కేలరీలు భారీగా చేరతాయి. ఇది దీర్ఘకాలంలో బరువు పెరగడానికి, ఊబకాయానికి, టైప్-2 డయాబెటిస్ (మధుమేహం) వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. ’ డీహైడ్రేషన్ : ఆల్కహాల్ మూత్రవిసర్జనను పెంచి డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. అలాగే, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు, కెఫిన్ ఉన్న కూల్ డ్రింక్స్, కూడా డీహైడ్రేషన్‌ను పెంచుతాయి. ఈ రెండూ కలిపి తాగినప్పుడు డీహైడ్రేషన్ సమస్య మరింత తీవ్రమవుతుంది. దీనివల్ల మరుసటి రోజు వచ్చే హ్యాంగోవర్ లక్షణాలు (తలనొప్పి, నీరసం) మరింత తీవ్రంగా ఉంటాయి. దీర్ఘకాలంలో కిడ్నీలపై కూడా భారం పడుతుంది. కెఫిన్ – ఆల్కహాల్ విరుద్ధ ప్రభావాలు: కొన్ని కూల్ డ్రింక్స్ కెఫిన్‌ను కలిగి ఉంటాయి. కెఫిన్ ఒక ఉత్తేజపరిచే పదార్థం, ఆల్కహాల్ ఒక నిషామయమైన పదార్థం. ఈ రెండింటినీ కలపడం వల్ల శరీరానికి తప్పుడు సంకేతాలు అందుతాయి. కెఫిన్ మిమ్మల్ని తాత్కాలికంగా చురుకుగా ఉంచడం వల్ల, మీరు ఎంత మత్తులో ఉన్నారో సరిగ్గా గ్రహించలేరు. ఇది మిమ్మల్ని మరింత మద్యం తాగేలా లేదా రిస్కీ ప్రవర్తనలకు పాల్పడేలా ప్రేరేపిస్తుంది. గుండెపై కూడా ఇది అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. డైట్ కూల్ డ్రింక్స్ కూడా సురక్షితం కాదు: చక్కెర లేని డైట్ కూల్ డ్రింక్స్ కలుపుకుంటే ఫరవాలేదు అనుకుంటే పొరపాటే. కొన్ని అధ్యయనాల ప్రకారం, డైట్ డ్రింక్స్‌లోని కృత్రిమ తీపి పదార్థాలు కూడా ఆల్కహాల్ శోషణను వేగవంతం చేయవచ్చని తెలుస్తోంది. కాబట్టి, చక్కెర లేకపోయినా, వేగంగా మత్తు ఎక్కే ప్రమాదం వీటితోనూ ఉంది. మద్యంలో కూల్ డ్రింక్ కలపడం రుచిగా అనిపించవచ్చు, కానీ ఆరోగ్యానికి ఖచ్చితంగా మంచిది కాదు. ఇది తెలియకుండానే ఎక్కువ మద్యం తాగేలా చేయడం, ఆల్కహాల్‌ను వేగంగా రక్తంలో కలిసేలా చేయడం, శరీరంలో చక్కెర



శాతాన్ని పెంచడం, డీహైడ్రేషన్‌కు గురిచేయడం వంటి అనేక సమస్యలకు కారణమవుతుంది. దీర్ఘకాలంలో ఊబకాయం, మధుమేహం, కాలేయ సమస్యలు, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, మద్యం సేవించాల్సి వస్తే, దానిని నీటితో లేదా తక్కువ పరిమాణంలో సోడాతో (చక్కెర లేనిది) కలుపుకోవడం కొంతవరకు మేలు. అయితే, అన్నింటికంటే ముఖ్యమైనది మితంగా సేవించడం లేదా పూర్తిగా దూరంగా ఉండటం. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది, బాధ్యతాయుతంగా వ్యవహరించండి!




# డైనోసర్‌తో ఫైట్.. అతిగా లేదూ?



రాజమౌళి సినిమాల్లో యాక్షన్ ఘట్టాలు ఎంత గొప్పగా ఉంటాయో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. కెరీర్ ఆరంభంలో చేసిన మిడ్ రేంజ్ సినిమాల నుంచి.. బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి భారీ చిత్రాల వరకు యాక్షన్ సీక్వెన్సులను డిజైన్ చేయడంలో జక్కన్న ప్రత్యేక శ్రద్ధ పెడతాడు. 'ఆర్ఆర్ఆర్'లో ఆ సీక్వెన్సులు చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు కూడా ఫిదా అయిపోయారు. జేమ్స్ కామెరూన్ లెజెండరీ డైరెక్టర్లను కూడా అందులోని సన్నివేశాలు అబ్బురపరిచాయి. దీంతో ఆయన తర్వాతి చిత్రం కోసం ప్రపంచమంతా అమితాసక్తితో ఉంది. మహేష్ బాబు హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలోనూ అద్భుత యాక్షన్ ఘట్టాలు ఉంటాయని.. హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో వాటిని తీర్చిదిద్దబోతున్నారని చిత్ర వర్గాలు చెబుతాయి. ఈ క్రమంలోనే మహేష్-రాజమౌళి సినిమాలోని ఒక యాక్షన్ ఘట్టం గురించి క్రేజీ రూమర్ ప్రచారంలోకి వచ్చింది. ఇందులో డైనోసర్‌గా మహేష్ బాబు ఫైట్ చేస్తాడన్నది ఆ రూమర్ సారాంశం. ఈ కథ ఆఫ్రికా అడవుల నేపథ్యంలో నడుస్తుందని.. హాలీవుడ్లో వచ్చిన అడ్వెంచరస్ సినిమాలను తలపిస్తుందని చిత్ర వర్గాలు ఇప్పటికే సంకేతాలు ఇచ్చాయి. ఈ నేపథ్యంలోనే డైనోసర్ ఫైట్ పెట్టారని అంటున్నారు. కానీ మహేష్.. డైనోసర్‌తో ఫైట్ చేయడం వినడానికి క్రేజీగా అనిపించినా, ఇది మరీ అతిగా ఉంటుందేమో అన్న చర్చ కూడా జరుగుతోంది. 'ఆర్ఆర్ఆర్'లో తారక్-పులి మధ్య ఫైట్ కొంచెం అతిశయంగా కనిపించింది. సహజంగా అనిపించలేదు. అలాంటిది జక్కన్న ఈసారి మహేష్‌కు, డైనోసర్‌కు మధ్య ఫైట్ పెట్టి ఎంత కన్విన్సింగ్‌గా తీస్తాడు అన్నది ప్రశ్నార్థకం. అసలు నిజంగా ఈ సీక్వెన్స్ సినిమాలో ఉందా.. ఊరికే సోషల్ మీడియా జనాలు ప్రచారం కూడా దీన్ని క్రియేట్ చేశారా అనే సందేహాలు కూడా కలుగుతున్నాయి. నిజంగా ఈ సీక్వెన్స్ ఉన్నట్లయితే.. త్వరలో రాజమౌళి అండ్ కో పెట్టబోయే ప్రెస్ మీట్లో క్లారిటీ వచ్చే అవకాశముంది.


# పహల్గాం దాడితో ఆ బాలీవుడ్ మూవీ బ్యాన్




మంగళవారం జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 28 పైగా అమాయకులైన టూరిస్టులు చనిపోవడం యావత్ భారతదేశంలో సెగలు రేపుతోంది. ఈ విషయంపై ప్రతీ భారతీయుడూ ఎంతో ఆగ్రహంగా ఉన్నారు. పర్యాటక ప్రాంతమైన పహల్గామ్ ను చూడాలని ఎందరో ఆ ప్రాంతాన్ని సందర్శిస్తూ ఉంటారనే విషయం తెలిసిందే. పర్యాటకులు అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తుండగా ఉగ్రవాదులు దాడి చేసి వాళ్లను మతం అడిగి మరీ ప్రాణాలు తీసిన విధానం అందరిలో ఆగ్రహ జ్వాలలు రేకెత్తిస్తున్నాయి. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్తాన్ హస్తం ఉందనే వాదనలు దేశ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ కు సంబంధించిన చాలా విషయాలపై ఇప్పుడు డిస్కషన్స్ జరుగుతున్నాయి. అయితే ఈ ఎఫెక్ట్ ఇప్పుడో పాకిస్తాన్ సినిమాపై పడుతుంది. ఆ సినిమానే అబిర్ గులాల్. మే 9న ఈ సినిమా రిలీజ్ కాబోతుంది. ఈ దుర్ఘటనకు రియాక్ట్ అవుతూ అందరూ అబిర్ గులాల్ సినిమాను బ్యాన్ చేయాలంటూ పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. దానికి కారణం ఇందులో పాకిస్తానీ నటుడైన ఫవర్ ఖాన్ నటిస్తుండమే. ఫవర్ ఖాన్ హీరోగా, వాణి కపూర్ హీరోయిన్ గా అబిర్ గులాల్ తెరకెక్కింది. ఆర్తి ఎస్ బాగ్ది డైరెక్టర్ గా తెరకెక్కిన ఈ సినిమాను రిలీజ్ కాకుండా బ్యాన్ చేయాలని, పాకిస్తానీ నటుడున్న సినిమాను చూడబోమని అందరూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ కూడా వచ్చింది. అయితే ఫవర్ ఖాన్ కు ఇదేమీ ఇక్కడ మొదటి సినిమా కాదు. 2014లోనే ఆయన ఖూబ్సూరత్ తో బాలీవుడ్ లోకి ఎంటరయ్యాడు. ఆపై 2016లో కపూర్ అండ్ సన్స్, ఏ దిల్ హై ముష్కిల్ లో కనిపించాడు. ఆ తర్వాత నుంచి పాకిస్తాన్ లోనే ఉంటూ పలు సినిమాల్లో నటించి ఇప్పుడు అబీర్ గులాల్ సినిమాతో బాలీవుడ్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నాడు. రొమాంటిక్ లవ్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఈ సినిమాను అసలు రిలీజ్ చేయొద్దంటూ, బ్యాన్ చేయమని కోరుతూ నెటిజన్లు ఈ విషయాన్ని హ్యాష్‌ట్యాగులతో ట్రెండ్ చేస్తున్నారు. మరి ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ దీనిపై ఎలా స్పందిస్తుందో చూడాలి. బాలీవుడ్ రిపోర్ట్స్ ప్రకారం అబీర్ గులాల్ ను వాయిదా వేస్తున్నారని తెలుస్తోంది. ఈ ఎటాక్స్ పై పాకిస్తానీ నటుడు ఫవర్ ఖాన్ రెస్పాండ్ అవకపోతే ఆయనపై, ఆయన సినిమాపై మరింత వ్యతిరేకత రావడం మాత్రం గ్యారెంటీ.

# ప్రమోషన్స్ లో మనోడే టాప్.. స్ట్రాటజీ అలా ఉంది మరి!

ఏ సినిమా రిలీజ్ అవుతున్నా ప్రమోషన్స్ కంపల్సరీ. అందులో హీరోలు కచ్చితంగా సందడి చేయాల్సిందే. అప్పుడే మూవీపై హైప్ క్రియేట్ అవుతుంది. అందుకే ఇప్పుడు టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని, కోలీవుడ్ ప్రముఖ నటుడు సూర్య తమ అప్ కమింగ్ చిత్రాల ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు. రెండు సినిమాలపై కూడా ఆడియన్స్ లో హోప్స్ ఉన్నాయి. చేయనుండగా, రెట్రోతో సూర్య థియేటర్లలోకి రానున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న ఆ రెండు సినిమాలు.. మే 1వ తేదీన విడుదల అవ్వనున్నాయి. అయితే ప్రమోషన్స్ విషయంలో చూసుకుంటే సూర్య కన్నా నాని తన డామినేషన్ చూపిస్తున్నారు. ఓ రేంజ్ లో సందడి చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ లో వరుస ఇంటర్వ్యూలు ఇచ్చిన నాని.. ఇప్పుడు బీ టౌన్ లో ఉన్నారు. అక్కడ ఇంటర్వ్యూస్ ఇస్తున్న టైమ్ లోనే.. ఇక్కడ కూడా వీడియోస్ బయటకు వస్తున్నాయి. దీంతో ఎక్కడ చూసినా నానినే కనిపిస్తున్నారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు.. నాని ఇంటర్వ్యూల గ్లింప్సే కనిపిస్తున్నాయి. దీంతో ప్రమోషన్స్ విషయంలో నాని ఓ స్ట్రాటజీ ఫాలో అయినట్లు క్లియర్ గా తెలుస్తోంది. అది వర్కౌట్ అయిందని చెప్పాలి. మరికొద్ది రోజుల్లో జరగనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్ ను స్పెషల్ అండ్ గ్రాండ్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. మొత్తానికి ట్రైలర్ తో పాజిటివ్ బజ్ క్రియేట్ అవ్వగా.. ఇప్పుడు ప్రమోషన్స్ తో మంచి హైప్ నెలకొంది. అయితే తెలుగులో రెట్రో కన్నా హిట్-3పైనే ఎక్కువ బజ్ ఉంది. ఎందుకంటే సూర్య గత మూవీ కంగువా డిజాస్టర్ గా మారింది. ఆ తర్వాత మేకర్స్ రిలీజ్ ట్రైలర్.. అనుకున్నంతలా



తెలుగు ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. కథలో కొత్తదనం లేదని అనేక మంది కామెంట్స్ పెట్టారు. అలా అని సినిమాపై ఇప్పుడు మనం జడ్జిమెంట్ ఇవ్వలేం. కోలీవుడ్ లో ఓకే కానీ.. టాలీవుడ్ లో మాత్రం హైప్ అంతగా లేదని తెలుస్తోంది. అయితే కార్తీక్ సుబ్బరాజ్ మ్యాజిక్ క్రియేట్ చేస్తే సినిమా హిట్ అయ్యే అవకాశం ఉంది. కానీ ప్రమోషన్స్ విషయంలో నాని.. హైప్ విషయంలో హిట్-3 చిత్రాలు ముందున్నాయి. మరి రిలీజ్ అయ్యాక రెండు సినిమాలు ఎలాంటి హిట్ అవుతాయో అంతే వేచి చూడాలి.



# కల్కి 2 : అప్పుడు 3-4.. ఇప్పుడు 7-8

ప్రభాస్ ప్రధాన పాత్రలో నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కల్కి 2898 ఏడీ' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. భారీ కలెక్షన్స్‌ను దక్కించుకోవడం మాత్రమే కాకుండా సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఫ్యూచర్ ఎలా ఉండబోతుంది అనే విషయాన్ని దర్శకుడు చూపించిన తీరు హాలీవుడ్ సినిమాల శైలిలో ఉందంటూ ప్రశంసలు దక్కాయి. కథను మధ్యలో ముగించిన దర్శకుడు సెకండ్ పార్ట్ కోసం ఎక్కువ కథను ఉంచాడని టాక్. ఇప్పటికే సెకండ్ పార్ట్‌కి సంబంధించి కొంత మేరకు షూటింగ్ పూర్తి అయింది. మిగిలిన షూటింగ్ ఎప్పుడు ప్రారంభం అయ్యేది క్లారిటీ రావాల్సి ఉంది. ఆ మధ్య ఒక సినిమా ఈ వెంట్‌లో నిర్వాత స్వప్న దత్, ప్రియాంక దత్‌లు మాట్లాడుతూ కల్కి 2898 ఏడీ సినిమా సెకండ్ పార్ట్‌కి సంబంధించిన షూటింగ్ 2025లో జరిగే అవకాశం ఉందని అన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులను చూస్తూ ఉంటే ఈ ఏడాదిలో సినిమా షూటింగ్ జరిగే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం ప్రభాస్ కమిట్ అయిన సినిమాలు చూస్తూ ఉంటే కల్కి సినిమా కోసం ఇప్పట్లో డేట్లు ఇచ్చే అవకాశాలు లేవేమో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా దర్శకుడు నాగ్ అశ్విన్ ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో కల్కి 2 సినిమా గురించి ప్రశ్నించిన సమయంలో తనదైన శైలిలో ఫన్నీ వే లో సమాధానం ఇచ్చి, ప్రభాస్ అభిమానులు మరిన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే అని చెప్పకనే చెప్పాడు. ? నాగ్ అశ్విన్ మాట్లాడుతూ... ఇంతకు ముందు మనం కలిసినప్పుడు కల్కి 2898 ఏడీ మూడు-నాలుగు గ్రహాలు కలిసిన సమయంలో విడుదల అవుతుందని చెప్పాను. ఇప్పుడు ఏడు-ఎనిమిది గ్రహాలు కలిసిన తర్వాత సీక్వెల్ విడుదల ఉండే అవకాశం ఉందని అన్నాడు. నాగ్ అశ్విన్ వ్యాఖ్యలు చూస్తూ ఉంటే సీక్వెల్ విడుదల తేదీ విషయంలో ఆయనకు కూడా స్పష్టత లేదని తెలిసి పోయింది. కథ ఇతర విషయాలు అన్నీ పార్ట్ 2 కోసం సిద్ధంగా ఉన్నాయి. అయినా ఎందుకు ఆలస్యం అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. సీక్వెల్ కోసం వెయిట్ చేయించి బజ్ క్రియేట్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారా అనే అనుమానాలు కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు.‾ ప్రభాస్‌తో పాటు ఈ సినిమాలో అమితాబచ్చన్, కమల్ హాసన్, శోభన, దీపికా పదుకునే, దిశా పటానీ ఇంకా పలువురు ప్రముఖ నటీనటులు కనిపించారు. దీపికా పదుకునే ను మొదటి పార్ట్‌లో గర్భవతిగా చూపించారు. సెకండ్ పార్ట్‌లో ఆమె కల్కికి జన్మనివ్వడం, ఆ బిడ్డ చుట్టూ కథ తిరగడం మనం చూడబోతున్నామని ప్రచారం జరుగుతోంది. ఇప్పటి వరకు మేకర్స్ నుంచి కథ విషయమై ఎలాంటి లీక్ లేదు. కానీ మహాభారతంను మరింత ఎక్కువగా చూపించబోతున్నారని, పలువురు స్టార్స్ మళ్లీ సెకండ్ పార్ట్‌లోనూ గెస్ట్ అప్పియరెన్స్ ఇవ్వబోతున్నారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మొత్తానికి సీక్వెల్ ఎప్పుడు వచ్చిన తెలుగు ప్రేక్షకుల్లోనే కాకుండా అన్ని భాషల ప్రేక్షకుల్లోనూ అంచనాలు భారీగా ఉండే అవకాశాలు ఉన్నాయి.



## టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో మేడే వేడుకలు

### మేడే పోస్టర్ ఆవిష్కరించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



విజయవాడ(విజయ సారధి ప్రతినిధి, సిరివెళ్ల నాగరాజు):టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కుల రఘురామరాజు ఆధ్వర్యంలో నిర్వహించబోయే మేడే వేడుకల పోస్టర్ ను ఎంపి కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మే1 తేదీ సాయంత్రం 4గంటలకు మొగ్గల్రాజపురంలోని పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులో గల సిద్ధార్థ హోటల్ మేనేజ్ మెంట్ కాలేజ్ గ్రౌండ్స్ లో మేడే వేడుకలు నిర్వహిస్తున్నట్లు టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కుల రఘురామరాజు ఎంపి కేశినేని శివనాథ్ కి వివరించారు. శ్రామికులకి, కార్మికులకి, బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్, ప్రధానకార్యదర్శి ఆదిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూతక్కి రాము, కోశాధికారి ఆకుల సూర్యప్రకాష్, జిల్లా అధ్యక్షుడు సుంకర విష్ణు కుమార్, తూర్పునియోజకవర్గ టి.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు రామవరపు అశోక్, సీనియర్ నాయకులు దాసరి కనకరావు లతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

### ఎన్.టి.ఆర్. జిల్లా నగరంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్న యాంటీ నార్కోటిక్ మరియు ఈగల్ టీం బృందాలు...

విజయవాడ(విజయ సారథి, ప్రతినిధి సిరివెళ్ల నాగరాజు):ఎన్. టి.ఆర్.జిల్లానందు శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు ఎ.సి.పి.లు శ్రీ ఎస్.కిరణ్ కుమార్ గారు, శ్రీమతి కె.లతాకుమారి గార్ల పర్యవేక్షణలో, పోలీస్ కమిషనరేట్ పరిదిలో



యాంటీ నార్కోటిక్ మరియు ఈగల్ టీం లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీ నిర్వహించి చట్ట వ్యతిరేకంగా మద్యం, గంజాయి మరియు ఇతర వస్తువులను రవాణా నియంత్రించడం, అనుమానిత ప్రదేశములపై నిఘా పటిష్టం చేయడంతోపాటు విరివిగా ఆయా ప్రదేశాలను తనిఖీ చేయడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిని అదుపులోకి తీసుకోవడంతో వారికి మత్తు పధార్ధాలను సేవించడం వలన కలిగే అనార్ధాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. మాదకద్రవ్యాలను ఉపయోగించడం వలన కలిగే అనర్ధాలపై స్కూల్స్, కళాశాలల మరియు పబ్లిక్ ప్రదేశాలలో యువతకు పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ది.23.04.2025 తేదీన యాంటీ నార్కోటిక్ మరియు ఈగల్ టీం బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించి 45 మంది అనుమానిత వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఓపెన్ ప్రదేశాలలో మద్యం సేవించిన 40 మందిని అదుపులోనికి తీసుకుని తగు చర్య నిమిత్తం వారిని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది.

# దేశాభివృద్ధి చూసి ఓర్వలేక పాకిస్తాన్ ఈ దాడిని ప్రోత్సహించింది

విజయవాడ(విజయ సారథి ప్రతినిధి సిరివెళ్ల నాగరాజు):దేశ ప్రజలందరూ ఐక్యంగా వుండటం, దేశాభివృద్ధి చూసి ఓర్వలేక ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పక్కదేశమైన పాకిస్తాన్ సహకారంతోనే పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై దాడికి పాల్పడ్డారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ (విజయ) చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం మిల్క్ ఫ్యాక్టరీలో పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై జరిపిన దాడిని ఖండిస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మానవహారం నిర్వహించారు. ఈ మానవహారం కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొని ఉగ్రవాదుల దాడిని ఖండించారు. ఉగ్రవాదం నశించాలి,దోషులను శిక్షించాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ఆధ్వర్యంలోనే ఈ దాడి జరిగిందని భారతదేశం గట్టిగా విశ్వసిస్తుందన్నారు. ఈ ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం దేశ ప్రజలందర్నీ కలిచివేసిందన్నారు. కులమతాలకు అతీతంగా దేశ ప్రజలందరితో పాటు కాశ్మీర్ ప్రాంత ప్రజలు కూడా శాంతినే కోరుకుంటూ ఈ దాడిని ఖండించారని తెలిపారు. ఇలాంటి దాడుల చేసి దేశ ప్రజల ఐక్యతను విచ్ఛనం చేయలేరని తెలిపారు. సైనిక దుస్తుల్లో వచ్చి ఇలాంటి దాడులకి పాల్పడిన దోషులను త్వరలోనే పట్టుకుని కేంద్రం ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం భద్రత పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఉగ్రవాదుల దాడుల మృతి చెందిన మృతుల కుటుంబాలకు దేశ ప్రజలందరూ అండగా వుంటారని తెలిపారు. ఈ ఉగ్రవాదుల దాడిలో గాయపడిన వారికి సానుభూతి తెలుపుతూ, మృతి చెందిన వారికి సంతాపం తెలియపర్చారు. మృతి చెందిన వారిపవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అనంతరం కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ (విజయ) చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ .కాశ్మీర్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించేలా దాడికి తెగబడిన ఉగ్రవాదుల పట్ల కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించబోదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఫతావుల్లాహ్, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆషా, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, పశ్చిమనియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, పశ్చిమ నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు నమ్మిభాను ప్రకాష్, రాష్ట్ర బిసి సెల్ నాయకులు గుర్రం కొండ, క్లస్టర్ ఇన్చార్జ్ లు యేదుపాటిరామయ్య, సుఖాసి కిరణ్, భవానీ ప్రసాద్, సుబ్బారెడ్డి, లోకేష్, డివిజన్ అధ్యక్షులు నాగోతిరామారావు,గంగాధర్ రెడ్డి, బుదాలి నందకుమారి, పీతాని పద్మ,చిన్న సుబ్బయ్య, ఈశ్వర్, రేగళ్ల లక్ష్మణరావు, ముదిరాజు శివాజీ, కునికికొండయ్య,నలీమ్, టిడిపి నాయకులు శివశర్మ, తిరుమలేషు,గంగవరపు మురళీ, ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర్ బాబుతో పాటు మిల్క్ ప్యాక్టరీ బోర్డ్ మెంబర్స్ , ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

### ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)మిల్క్ ప్రాజెక్ట్ లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా మానవహారం




# అమరావతికి సింహద్వారంగా విజయవాడను తీర్చిదిద్దుతాం

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ(విజయ సారథి,ప్రతినిధి సిరివెళ్ల నాగరాజు):వైసీపీ హాయంలో విజయవాడ అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించలేదు2014లో చేపట్టిన పనులన్ని ఇప్పుడు మళ్ళీ మొదటికొచ్చాయివిజయవాడ అభివృద్ధికి నిధులు కొరత లేదు9వ డివిజన్‌లో రూ.170 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్, జ్యోతి కన్వెన్షన్ దగ్గర ప్రగతి నగర్, 1వ లైన్ ప్రాంతంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. ఎస్‌వీఎస్ కళ్యాణ మండపం దగ్గర డ్రైనేజీ పనులను, పటమటలంక కట్ట మీద వాటర్ పైప్‌లైన్ పనులకు ఎంపీ, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఈ డివిజన్‌లో ఈ రోజు 1 కోటి 70 లక్షల రూపాయలతో డ్రైనేజీ, రోడ్లు, వాటర్ పైపులైన్ పనులను శంఖుస్థాపన చేశామని, చాలావరకు పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతికి ముఖద్వారంగా ఉన్న విజయవాడ నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని విధాలుగా సహకరిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడ నగరంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. 2014వ సంవత్సరంలో టీడీపీ ప్రభుత్వ హాయంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, 2019వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆ అభివృద్ధి పనులను పూర్తి చేయలేదన్నారు. 2014వ సంవత్సరంలో టీడీపీ చేపట్టిన పనులను అన్నింటినీ మళ్ళీ ఇప్పుడు మొదటి నుంచి చేపట్టాల్సిన పరిస్తితులు ఏర్పడ్డాయని, వాటిని చేపడుతున్నామని వివరించారు.ద్దె రామమోహన్ మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ తనకున్న అన్ని వనరులను ఉపయోగించి విజయవాడ నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. 2014 వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు విజయవాడను రాష్ట్ర రాజధానిగా ప్రకటించి అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. 2019వ సంవత్సరంలో ముఖ్యమంత్రి అయిన వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి విజయవాడ అభివృద్ధికి రూ.150 కోట్లు మంజూరు చేస్తున్నానని అసెంబ్లీలో ప్రకటించగా, తన ఐదు సంవత్సరాల పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క రూపాయి కూడా కార్పోరేషన్ ఖజానాకు జమ చేయలేదని చెప్పారు. 2024వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.300 కోట్లను వివిధ దశల్లో విజయవాడ నగరాభివృద్ధికి మంజూరు చేసిందని చెప్పారు. అంతేకాకుండా విజయవాడ నగరాభివృద్ధికి ఏమి కావాలో డీపీఆర్ సిద్ధం చేసి తమకు అందచేస్తే ఎన్ని వేల కోట్ల రూపాయిలయినా మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. మద్రాస్ ఐఐటీ వంటి ఉన్నతమైన సంస్థలతో సంప్రందించి డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. విజయవాడ అభివృద్ధికి నిధుల కోరత, కొదవ లేదన్నారు. అమరావతికి విజయవాడను సింహద్వారంగా తయారు చేస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. గత పది నెలల కాలంలో తూర్పు నియోజకవర్గంలోని ఒకొక్క డివిజన్‌లో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా డ్రైయిన్లు మరమ్మత్తు చేసుకోడానికి రూ.50 కోట్లు మంజూరు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని చెప్పారు.చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. గతంలో రెండు సార్లు గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ఇప్పుడు మూడో సారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మరిన్ని ఎక్కువ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చేయిస్తున్నారని, అందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి దేవేంద్ర, సొంగా సంజయ్ వర్మ, పోతంశెట్టి నాగేశ్వరరావు, సూరపనేని సురేష్, చిలకపూడి లక్ష్మీ నరసింహారావు, అన్నాబత్తుల శ్రీదేవి, కడియాల దుర్గాభవాని, మొటపర్తి లక్ష్మి, వి.ఎం.సి. ఇ.ఇ. సామ్రాజ్యం, ఎ.ఇ. జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. ఎంపవర్మెంట్ ఢ రిలేషన్స్ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### ఎంఎస్ఎంఈ, సెర్ప్ కార్యకలాపాలపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర ప్రభుత్వ విప్ లు, కడప, కమలాపురం, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు ఆర్. మాధవి రెడ్డి, కృష్ణ చైతన్య రెడ్డి, సీ.ఆదినారాయణ రెడ్డి, జేసి అదితిసింగ్ లతో కలిసి సమీక్ష



# ఎంఎస్ఎంఈ ల సాధికారత తోనే.. రాష్ట్ర సాధికారిక సాధ్యం..!

కడప(విజయ సారథి):సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ల సాధికారతతోనే.. రాష్ట్ర సామాజిక, ఆర్థిక పరిపుష్టి సాధ్యం అవుతుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. ఎంపవర్మెంట్ ఢ రిలేషన్స్ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో జిల్లాలో ఎంఎస్ఎంఈ, సెర్ప్ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర ప్రభుత్వ విప్ లు, కడప, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు ఆర్. మాధవి రెడ్డి, సీ.ఆదినారాయణ రెడ్డి, జేసి అదితిసింగ్ లతో కలిసి రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. ఎంపవర్మెంట్ ఢ రిలేషన్స్ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా.. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో పారిశ్రామిక రంగం వైపు అవగాహన పెంచడం, పెట్టుబడి సాయం అందిస్తోందన్నారు. దేశంలో 10 లక్షల నుండి 120 కోట్ల పెట్టుబడితో నిర్వహించే ప్రతి పరిశ్రమను సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల క్రింద చేర్చడం జగిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దేశం సర్వతో ముఖాభివృద్ది చెందాలంటే భారీ పరిశ్రమలతో పాటు ఎంఎస్ఎంఈ ల పురోభివృద్ధి కూడా ఎంతో ముఖ్యం అన్నారు. పరిశ్రమలలో ఒక భాగంగా ఉన్న ఎంఎస్ఎంఈ విభాగాన్ని ఒక ప్రత్యేక పారిశ్రామిక రంగంగా ఒక పాలసీని తీసుకురావడం, అందుకు సంబంధించి "ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఒక వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను పొందేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతీ ఒక్కరూ ఏదో ఒక రంగంలో స్వయం ఉపాధిని పొందుతున్నారంటే జిల్లా యంత్రాంగం ఎంతొ కృషి చేస్తోందని అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకుని ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు. రాబోయో రోజుల్లో ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలి కుటుంబం ఒక నూతన పారిశ్రామిక వేత్తగా రాణించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కడప జిల్లా పరిశ్రమల గురించి ప్రస్తావిస్తూ ఈ జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలో జరుగుతున్న మహిళాభివృద్ధి, సంకేమ కార్యక్రమాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత, పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. పిఎమ్ఈజిపి, పిఎమ్ విశ్వకర్మ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఎంటర్ప్రెన్యూర్ షిప్ ను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ఎపి ఎంఎస్ఎంఈ డెవెలప్మెంట్ కార్పోరేషన్ ద్వారా రాంప్ ప్రోగ్రాం లాంచ్ చేయడం జరిగిందన్నారు.జిల్లా నుండి ఎలెక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్స్, బెరైటీస్, బేరియం క్లోరైడ్ వంటి ఉత్పత్తులు అధికంగా మేజర్ ఎగుమతులు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ ల అభివృద్ధి కోసం ఐపీఆర్ ట్రైనింగ్, జెడ్ సర్టిఫికేషన్, వెండర్ డెవెలప్మెంట్ ప్రోగ్రాం వంటి ప్రభుత్వ ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ఎంటర్ప్రెన్యూర్లకు ప్రోత్సాహాన్ని కల్పిస్తోందన్నారు.×× జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామిక వేత్త తయారు కావలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అని ఆ దిశగా మహిళలను యువతను జిల్లా అధికారులు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని మహిళా పొదుపు సంఘాలను ఈ-కామర్స్ బిజినెస్ వైపు అడుగులు వేయించి ప్రపంచ గుర్తింపుతో పాటు.. సంపూర్ణ సాధికారిత సాధించేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల కేంద్రం క్రింద రూ. 17,012.48 కోట్ల పెట్టుబడులతో మొత్తం 28 భారీ పరిశ్రమలు నడుస్తున్నాయని, దాదాపు 16,208 మందికి ఉపాధిని కల్పిస్తున్నాయన్నారు. అలాగే జిల్లాలో ఎంఎస్ఎంఈ వివరాలను ఆయన తెలియజేస్తు 79,438 పవర్ కనెక్షన్లు, 3,429 మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు, 17,100 సర్వీసింగ్ యూనిట్లు, 9,617 ట్రేడ్ యూనిటకు, 17,243 నాట్ వర్కింగ్ యూనిట్లు, 32, 618 నాట్ ఎంఎస్ఎంఈ యూనిట్లు, 80,007 సర్వేడ్ యూనిట్లు ఉన్నాయన్నారు. జిల్లా.మొత్తంగా ఏర్పాటైన యూనిట్లలో 77,746 యూనిట్లు ఉద్యం రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. కొత్త యూనిట్ల స్థాపనకు జిల్లాలో ఇప్పటి వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా.. అందిన దరఖాస్తుల్లో 3,526 ఇండస్ట్రియల్ క్లియరెన్స్ కోసం అందగా.. 3,426 ఆమోదం పొందయంజ్, 86 తిరస్కరించబడ్డాయన్నారు. 14 ప్రాసెసింగ్ లో ఉన్నాయని, ఎలాంటి దరఖాస్తులు పెండింగులో లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మంచి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. కడప జిల్లాలో ఆ దిశగా కొప్పర్తి పారిశ్రామిక వాడను.. రాష్ట్రంలోనే మోడల్ ఇండస్ట్రియల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగంగానే.. కొప్పర్తి పారిశ్రామిక వాడలో జిల్లాకే తలమానికంగా "ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ)" క్లస్టర్ లో పరిశ్రమలు రూపు దిద్దుకుంటున్నాయన్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన కంపెనీలు కొప్పర్తి పారిశ్రామిక వాడలో రూపుదిద్దుకుంటున్నాయని.. దీంతో జిల్లా యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు, కాంట్రాక్టర్లకు, పెట్టుబడిదారులకు మంచి అవకాశాలు పెరగనున్నాయని.. భవిష్యత్తులో జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధిలోకి రానుందని తెలిపారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఇండస్ట్రీలలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఇండస్ట్రీలో మ్యాన్ పవర్ అవసరం చాలా ఎక్కువగా ఉందన్నారు. స్థానిక యువత లోకల్ గా ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకోవాలన్నారు. ఉద్యోగార్థులు చిన్న ఉద్యోగం అనే ఆలోచన లేకుండా ఉన్న అవకాశాన్ని అందుకుని, పూర్తి స్థాయిలో ఆ రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. అపుడే వారి అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. యువత ఆలోచనా విధానంలో మార్పు తీసుకురాగలగాలన్నారు.ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, కృష్ణ చైతన్య రెడ్డిలు మాట్లాడుతూ... దేశంలోనే మొట్టమొదటిగా స్వయం సహాయక సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహకారంతో.. ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు. టిక్కి ఆర్గనైజేషన్ ప్రతినిధి రామ్మూర్తి నాయక్, డిక్కీ కో ఆర్డినేటర్ శివశంకర్, ఫ్యాప్సియా ప్రతినిధి గల్లా శ్రీధర్, జ్ఞానప్రకాశ్ కోఆర్డినేటర్ కొత్తగా ఎంటర్ప్రెన్యూషిప్ తీసుకుని యూనిట్లు నడుపుతున్న వారికి ప్రభుత్వం నుండి అందే రాయితీలను 6-12 నెలల్లోనే విడుదల చేస్తే.. బ్యాంకర్ల ఒత్తిడి లేకుండా యూనిట్ల నిర్వహణ సజావుగా జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ, డిఆర్డీఏలో ఎంఎస్ఎంఈ ల నిర్వహణ, కార్యాచరణపై వివిధ అంశాలపై జిల్లా అధికారులతో రాష్ట్ర మంత్రి సమీక్షించారు.అంతకు ముందు కొప్పర్తి లోని 540 ఎకరాల్లో ఏర్పాటైన మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో నిర్మించిన యూనిట్లను రాష్ట్ర మంత్రి పరిశీలించారు. ఈఎంసి క్లస్టర్ లోని అన్ని ప్రాంతాల్లో కలియతిరిగి అక్కడ జరుగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. అలాగే.. అధునాతన సదుపాయాలతో నిర్మితమైన ఎగ్జిక్యూటివ్ గెస్ట్ హౌస్ ను పరిశీలించి అక్కడ వాతావరణం, జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్కులో మౌలిక సదుపాయాలు, అన్ని రకాల వనరులను, అక్కడి నిర్వహణ యూనిట్లను, కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలను ఏపి ఐఐసి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యతతో పాటు అక్కడ సిబ్బంది, సదుపాయాలు తదితర వివరాలను వారు యజమాన్యంను అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సలహాలు, సూచనలు ఇస్తూ.. ఇక్కడ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు, సదుపాయలకు సంబందించి ఎలాంటి అవసరాలు వున్నా ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, ఇండస్ట్రియల్ జీఎం చంద్ బాషా, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, డిపిఎంలు, ఏ.పి.డి.లు, మెప్మా సి.ఎం.ఎం.లు, సెర్ప్ సిబ్బంది సంబందిత శాఖల అధికారులు, పలువురు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం కావాలి




శ్రీకాకుళం(విజయ సారథి):మౌలిక సదుపాయాలు కల్పనలో పూర్తిస్థాయి పారిశుధ్యం ప్రజలకు మార్గదర్శకంగా పంచాయతీలు పనిచేయాలని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. శ్రీకాకుళం పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కార్యక్రమం నిర్వహించారు. కొంతమంది సర్పంచులకు మరియు కొంతమంది ఉద్యోగులకు సత్కరించారు శ్రీకాకుళం నియోజకవర్గం లోని శాలిహుండం సర్పంచ్ శ్రీ కాంక్యాన ఆదినారాయణ ను ఈ సందర్భంగా సత్కరించారు మరింత బాధ్యత విధంగా ప్రజలకు అనుగుణంగా పంచాయతీలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు కలుగుతుందని తెలిపారు. పంచాయతీ వ్యవస్థలో ప్రధానంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పారిశుధ్యం ప్రజలకు అనుగుణంగా అధికారులు పనిచేసే విధంగా ఉద్యోగులు ప్రజలతో మమేకం అవ్వాలని అన్నారు. పంచాయతీ వ్యవస్థ దేశానికే పట్టుకొమ్మలాంటిమని అలాంటి పంచాయతీలో మంచి సేవలు అందించే విధంగా ప్రజలకు అందుబాటులోకి రావాలని అలా వచ్చిన నాడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు సర్పంచులు కార్యదర్శులు పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారుడిగా డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్ జి.సతీష్ రెడ్డి అనుభవం ఎపికి అవసరం

### :ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జి.సతీష్ రెడ్డి

అమరావతి (విజయ సారథి ప్రతినిధి, సిరివెళ్ల నాగరాజు):ఏరో స్పేస్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ కి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి కు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాష్ట్రానికి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలు రావాలని ఎంపి కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. మంగళగిరి ఎ.పి.ఐ.ఐ.సి కార్యాలయంలో గురువారం డాక్టర్ జి.సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్ జి.సతీష్ రెడ్డి అనుభవాన్ని రాష్ట్రానికి ఉపయోగపడే విధంగా ఏరో స్పేస్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ కి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదములు తెలిపారు. గత ఎనిమిది నెలల్లో రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకురావటం జరిగిందన్నారు. రాష్ట్రానికి డిఫెన్స్ పరిశ్రమలను రాష్ట్రంలో ప్రోత్సహించేందుకే సతీష్ రెడ్డి కి ఈ బాధ్యతలు అప్పగించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు విషయంలో డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాలకు చెందిన పరిశ్రమలకు మంచి భవిష్యత్తు వుంటుందన్నారు. అమరావతి లో క్రికెట్ స్టేడియానికి స్పోర్ట్స్ సిటీతో పాటే స్థలం కేటాయింపు జరుగుతుంది. స్థలం కేటాయింపు జరిగిన వెంటనే రెండు సంవత్సరాల్లో క్రికెట్ స్టేడియం పూర్తి చేస్తామని ఎంపి కేశినేని శివనాథ్ ఒక ప్రశ్నకు సమాదానం చెప్పారు. అంతకు ముందు జి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఏరో స్పేస్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ హబ్ కి తనని గౌరవ సలహాదారుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపి కేశినేని శివనాథ్ మెంబర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హోమ్, డిఫెన్స్ లో వుంటూ నేషనల్ లెవల్ లో రకరకాల ఇండస్ట్రీయలిస్టులను కలిసి రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.వీరందరి సహకారంతో చాలా తర్వగా పారిశ్రామికంగా అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రాన్ని ముందునిలబెడుతున్నాయి. తనకి ఏరో స్పేస్ డిఫెన్స్ రంగాల్లో వున్న అనుభవంతో రాష్ట్రంలో ఎక్కడెక్కడ డిఫెన్స్ క్లస్టర్స్ ఏర్పాటు చేయాలనే అంశంపై అధికారులతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. విజయవాడ, అమరావతి ప్రాంతాల్లో హైదరాబాద్ వెళ్లే మార్గంలో, అనంతపురం, విశాఖపట్టణం, కర్నూల్, నెల్లూరు,తిరుపతి ప్రాంతాల్లో ఇండస్ట్రీలు అభివృద్ధి చెందెందుకు పుష్కలంగా అనేక వనరులు వున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఐఐసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పొదుపు ప్రాముఖ్యత-పొదుపు ఎందుకు చేయాలి?

### డిపాజిట్ యొక్క అభద్రతల తొలగింపు బ్యాంకు వైపు మొదటి అడుగు
### పొదుపులు అంటే ఏమిటి?
### పొదుపు ఎందుకు చేయాలి? ఎలా చేయాలి?

నందికొట్కూరు(విజయ సారథి):వడ్డేమాన్ గ్రామంలో గురువారం రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సౌజన్యంతో ,సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో ,డిపాజిటర్ యొక్క అభద్రతల తొలగింపు, బ్యాంకు వైపు మొదటి అడుగు ,అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రామచంద్రుడు, సంస్థ అధ్యక్షులు దామోదర్ రెడ్డి ,కె. పుష్ప కుమార్, డైరెక్టర్ .వి.వో.ఏ .లక్ష్మీదేవి జనార్ధన్ ఆచారి ,మరియు రిసోర్స్ పర్సన్స్ కొమ్ము పాలెం శ్రీనివాస్ ,వెంకటేష్ పాల్గొన్నారు. అధ్యక్షులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, డిపాజిట్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ కార్యక్రమాలు వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశం డిపాజిటర్ కు ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించడం డిపాజిట్ యొక్క అభద్రతల తొలగించి, బ్యాంకు వైపు నడిపించడం. పొదుపు ఆవశ్యకతను తెలియజేసి, బ్యాంకుల్లోనే ఎందుకు పొదుపు చేయాలి ,విషయాలను తెలియజేశారు . పుష్ప కుమార్, మాట్లాడుతూ, యువతీ ,యువకులు, స్కిల్ సంబంధించిన ,ట్రైనింగ్ పొందుతూ ,వాటితో పాటు సర్టిఫికెట్లు కలిగి ఉంటే, బ్యాంకులు లోను కల్పించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ,మీ పిల్లలకు 64 రకాల స్కిల్ సంబంధించిన ,ట్రైనింగ్ శిక్షణ తరగతులు పాల్గొంటే, ఎంతో ఆర్థిక, సామాజిక ,అభివృద్ధి కార్యక్రమాలను ముందుకెళ్లగలుగుతారు, అనేక బ్యాంకులు ఖచ్చితంగా ట్రైనింగ్, శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్న, దాంట్లో ఉపయోగించుకోవాలి తెలిపారు .రిసోర్స్ పర్సన్స్ కొమ్ము పాలెం శ్రీనివాస్, వెంకటేష్ మాట్లాడుతూ, పొదుపు అంటే? మనం సంపాదించిన దాన్ని ఆదాయమని, వినియోగించిన దాన్ని ఖర్చు అని అంటాము. ఆదాయం ఖర్చుల మధ్య వ్యత్యాసాన్ని అదుపు చేయడమే పొదుపు అంటాము .అంటే, ఆదాయం ఎక్కువగా ఉండి ,ఖర్చు తక్కువగా ఉన్నప్పుడు వచ్చిన మిగులునే పొదుపు అంటాం .ఆర్థిక లక్ష్యాలను సాధించుటకు, భవిష్య అవసరాలను తీర్చుకొనుటకు జమ చేసిన డబ్బులు పొదుపు అంటాం .అనవసర ఖర్చులను తగ్గించడం లేక మానేయడం కూడా పొదుపే. పొదుపు ఎందుకు చేయాలి ?మన సాధారణ ఆదాయముతో కొనలేని వాటిని కొనడం కోసం, సొంత ఇల్లు సమకూర్చుకోవడం, ఉన్నత చదువులో వంటి పెద్ద ఖర్చులు భరించడానికి, అనారోగ్యం, ప్రమాదం ,మరణం, పకృతి వైపరీత్యం వంటి ఆకస్మిక ఖర్చులను భరించడానికి, పెద్ద వయసులో అవసరమై ఖర్చులను భరించడానికి సంపాదించేటప్పుడు ఉపయోగపడడానికి, కష్టార్జితమైన డబ్బులు సురక్షితమైన ప్రదేశంలో భద్రపరుచుకోవాలి. పొదుపులోని కొంత మొత్తాన్ని అత్యవసర, తక్షణ అవసరాలను వెంటనే వెనక్కి తీసుకుని సదుపాయముతో పొదుపు చేయాలి. అత్యవసర ఖర్చులు మాత్రమే చేయాలి. అనవసర ఖర్చులు తగ్గించుకోవాలి. చిన్న మొత్తాలతో పొదుపు ప్రారంభించి, క్రమేనా పెంచుకుంటూ నిరంతరం, క్రమం తప్పకుండా పొదుపు చేయాలి. ఆదాయ వయ్యాలను జాగ్రత్తగా గమనించి పొదుపు మొత్తం నిర్ణయించుకోవాలి. రోజువారి ఆదాయము నుంచి కొంత డబ్బు, ఏక మొత్తం ఆదాయం నుంచి అధిక డబ్బులు పొందుపు చేయాలి .బ్యాంకుల్లోని పొదుపు ఎందుకు చేయాలి? భద్రత .,డబ్బుని మన ఇంటిలో పెట్టెలో పెట్టిన ,పరుపు కింద పెట్టిన, పర్సులో పెట్టిన కూడా డబ్బులు దొంగలించబడవచ్చు, పాడవచ్చు, వరదల




వంటి పకృతి వైపరీత్యాల వచ్చినప్పుడు పోగొట్టుకోవచ్చు, కానీ, బ్యాంకుల్లో డబ్బు మాత్రం సురక్షితంగా ఉంటుంది. బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నియంత్రణలో ఉంటాయి. వృద్ధి ;బ్యాంకు ఖాతాలో ఉంచిన డబ్బుకు మనకు వడ్డీ లభిస్తుంది. అది మన డబ్బు వృద్ధి అవ్వడానికి ఉపయోగపడుతుంది .ఇంటిలో ఉంచిన డబ్బుకు వడ్డీ రాదు కనుక వృద్ధి అవ్వదు .రుణాలు; మనకున్న పొదుపు ఖాతా, కాల పరిమితి ,రికరింగ్ డిపాజిట్ ఖాతాల ఆధారంగా మనకు ఇల్లు కొనుక్కోవడానికి ,విద్య రుణాలు వంటివి బ్యాంకు మంజూరు చేస్తుంది .ఇది పొదువు భద్రత, రుణాలు ,వృద్ధికి, కారణమవుతుంది.

# గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలనలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీరాజ్ వ్యవస్థ

### పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువగా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు(విజయ సారథి):గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఉన్న పంచాయతీ రాజ్ వ్యవస్థకు, 1947 స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఉన్న పరిస్థితికి చాలా వ్యత్యాసం ఉందన్నారు.. 73 వ సవరణ కు ముందు స్థిరమైన లేదా ప్రామాణిక యంత్రాంగం ఉండేది కాదన్నారు..స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు లేవని, ఉండేవి కాదని, మహిళలకు ప్రాతినిధ్యమే ఉండేది కాదని తెలిపారు.. మహిళలు అయితే గుర్తించే వారే కాదన్నారు....ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని, సింఘ్వి, బల్వంత్ రాయ్ మెహతా తదితర కమిటీలు, దేశంలో ఉన్నఅత్యున్నత మేధావులు, సంస్థలు అధ్యయనం చేసిన తర్వాత 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా 11 వ షెడ్యూల్లో 243 ఆర్టికల్ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ ను రూపొందిస్తూ చట్టం చేశారన్నారు. ఆ చట్టాన్ని రాజ్యసభ, లోక్ సభ తో పాటు అన్ని అసెంబ్లీల్లో కూడా ఆమోదం చేసిన తర్వాత ఏప్రిల్ 24, 1993 సంవత్సరం నుండి అమలు లోకి రావడం జరిగిందన్నారు.. అందుకే ఈరోజును జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.73 వ సవరణ ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థ లో పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం అయిందని కలెక్టర్ తెలిపారు.. పంచాయితీలకు చట్టపరమైన గుర్తింపు ఇవ్వడం, ఆర్థిక స్వయం ప్రతిపత్తి కల్పించడం వంటి సంస్కరణలు వచ్చాయన్నారు.. ఫైనాన్స్ కమిషన్ పరిధిలోకి రావడం, స్టేట్ ఎలెక్షన్ కమిషన్ ద్వారా సక్రమంగా ఎన్నికలు జరపడం, లోకల్ బాడీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం రిజర్వేషన్, మహిళకు 33 శాతం రిజర్వేషన్ లు కల్పించడం జరిగిందన్నారు.. స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయని, ఎంపిడిఓ లు, డి ఎల్ డి వో లు తదితర వ్యవస్థల ద్వారా గ్రామీణాభివృద్ధితో పాటు ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువగా తీసుకువెళ్లడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు..జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలు చేశామని, వేజ్ కాంపొనెంట్, మెటీరియల్ కాంపొనెంట్ లో వంద శాతం లక్ష్యాలను సాధించామని, అదే విధంగా జిల్లాలో సీసీ రోడ్ల నిర్మాణంలో భాగంగా రూ. 80 కోట్లతో 119 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాన్ని 3 నెలల్లో పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ఇది ఒక ప్రత్యేకమైన విజయమని, ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో పని చేయాలని కలెక్టర్ పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.. నేషనల్ ఈ గవర్నెన్స్ అవార్డ్ ల కోసం దేశమంతటా కలిపి లక్షా 40 వేల దరఖాస్తులు రాగా, ఇందులో 6 గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారని, ఆ 6 గ్రామ పంచాయతీలలో మద్దికెర మండలం పెరవలి గ్రామం ఎంపిక నేషనల్ ఈ గవర్నెన్స్ అవార్డ్ కి ఎంపిక కావడం అభినందనీయమన్నారు.. అలాగే ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద జిల్లాలో మద్దికెర, హోళగుంద, చిప్పగిరి మండలాలు ఎంపిక అయ్యాయని, ఇందులో మద్దికెర మండలం సౌత్ ఇండియా రీజియన్ లో మొదటి స్థానంలో ఉండగా, కేంద్రప్రభుత్వం రూ.1.50 కోట్లను మంజూరు చేసిందన్నారు..చిప్పగిరి మండలం కూడా 6 వ స్థానంలో ఉందన్నారు.. కేంద్ర,




రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయనడానికి ఇది ఒక ఉదాహరణ అని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేసేలా వ్యవస్థ పట్ల, ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజల్లో సమగ్రమైన అవగాహన తీసుకురావాలని, అధికారులకు వ్యవస్థ పైన పూర్తి పట్టు ఉండాలని కలెక్టర్ సూచించారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందేలా మరింతగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, గూడూరు ఎంపిడిఓ శివ నాగ ప్రసాద్ పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి మాట్లాడారు..అనంతరం ఉత్తమ పనితీరు కనపర్చిన పంచాయతీ రాజ్ ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు, ఇతర సిబ్బందికి కలెక్టర్ మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు... కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బారెడ్డి, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జి.సిగడాం మండల నూతన కమిటీ పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాకుళం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ధర్మాన కృష్ణదాస్, ఎచ్చెర్ల మాజీ శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్




శ్రీకాకుళం(విజయ సారథి):ఎచ్చెర్ల నియోజకవర్గం జి.సిగడాం మండలం జి.సిగడాం గ్రామంలో ఏర్పాటు చేసునటువంటి జి.సిగడాం మండల నూతన కమిటీ పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీకాకుళం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, ఎచ్చెర్ల మాజీ శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందుగా మండల నాయకులతో కలిసి స్వర్గీయ డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళిలు అర్పించిన శ్రీకాకుళం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ధర్మాన కృష్ణదాస్,ఎచ్చెర్ల మాజీ శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్.అదే విధంగా నూతనంగా ఎన్నికైన జి.సిగడాం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులను దుస్సాలువతో సత్కరించి ప్రతీ ఒక్కరిని పరిచయం చెయ్యడం జరిగినది. ఈ సందర్భంగా ఎచ్చెర్ల మాజీ శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ కార్యకర్తనే పార్టీకి వెన్నుముక అని కార్యకర్తే లేకపోతే పార్టీకి మనుగడ లేదని తెలుసుకొని వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు.అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాటాల్లాడుతూ నాయకులకు, కార్యకర్తల మధ్య అనుబంధాన్ని మరింత పెంచకోవాలని అన్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గానికి వైసిపి సమన్వయకర్త గొర్లె కిరణ్ కుమార్ అనే స్పష్టం చేసారు.ఈ విషయంలో ఎవరూ కూడా తర్జన బర్జన పడకుండా ఈ నియోజవర్గానికి కిరణే వచ్చే ఎన్నికలల్లో అభ్యర్ది అని అందుకు మీరు కిరణ్ కుమార్ నాయకత్వాన్ని బలపరిచి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చెయ్యడమే ద్యేయంగా కష్టపడి పనిచేయ్యలన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఇంటిలేక్చువల్ ఫోరేం జనరల్ సెక్రటరీ పిల్లల రామకృష్ణ,వైసిపి జిల్లా అధికారి ప్రతినిధి సనపల నారాయణ రావు, జి.సిగడాం ఎంపీపి మిసాల సత్యవతి, ఎంపీపి ప్రతినిధి మిసాల వెంకటరమణ,జెడ్పిటీసి కాయల రమణ,మండల పార్టీ అధ్యక్షులు డోల వెంకట రమణ,వైస్ ఎంపీపిలు మిసాల సాద్విమని,తోలేటి వెంకటరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు పిల్లల శివ కుమార్,జిల్లా అర్గనైసింగ్ సెక్రటరీ పెడాడ శ్రీరామూర్తి,నియోజవర్గ విభాగం అద్యక్షులు ఈసర్ల గోవింద,లావేరు మండల ఎంపీపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ,జెడ్పిటీసి మిసాల సీతం నాయుడు,మండల పార్టీ అద్యక్షులు దన్నాన రాజి నాయుడు, ఎచ్చెర్ల మండల పార్టీ అధక్షులు బోర సాయి రామ్ రెడ్డి,ఎచ్చెర్ల నియోజకవర్గ బి సి సెల్ అధ్యక్షులు మజ్జి రమేష్,జి.సిగడాం మండల నూతన కమిటీ సభ్యులు, నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచ్ లు ,ఎంపిటీసులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం

ఇంద్రకీలాద్రి,విజయవాడ(విజయ సారథి,ప్రతినిధి సిరివెళ్ల నాగరాజు):ఆంధ్ర ప్రదేశ్ ఏరోస్పేస్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ కి సలహాదారుడిగా నియమితులైన డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి ఈరోజు ఉదయం శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్నారు.వారి వెంట పలువురు కేంద్ర, రాష్ట్ర అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ బృందమునకు ఆలయ మర్యాదలతో దర్శనం అయిన అనంతరం వేద ఆశీర్వచనం, ప్రసాదములను పండితులు అందించారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com